# శుభోదయం

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 255, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శుక్రవారం - 29 - నవంబర్ - 2024


## లక్కున్నోడు..
## బ్రిటన్ వ్యక్తికి రూ.1,800 కోట్ల జాక్‌పాట్!




నేషనల్ లాటరీ టికెట్‌లో జాక్‌పాట్ కొట్టిన యూకే వ్యక్తి

బ్రిటన్‌లోనే మూడో అతిపెద్ద లాటరీ ప్రైజ్‌మనీ గెలుచుకున్న వైనం

ఇటీవల నిర్వహించిన డ్రాలో 07, 11, 25, 31, 40 నంబర్లకు జాక్‌పాట్

## గురుకులాలు, ఆసుపత్రుల్లో
## ఆహార నాణ్యతను పరిశీలించేందుకు టాస్క్‌ఫోర్స్




ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలనూ తేల్చనున్న టాస్క్‌ఫోర్స్

పాఠశాల ఫుడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశాలు

ఫుడ్ సేఫ్టీ కమిటీ రుచి చూశాకే విద్యార్థులకు భోజనం వడ్డించాలని స్పష్టీకరణ

## రాంగోపాల్ వర్మ క్వాష్ పిటిషన్‌పై ఏజీ వచ్చి వాదనలు వినిపిస్తారు
## : హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వ న్యాయవాది




తనపై కేసులు నమోదు కాకుండా ఆదేశించాలని హైకోర్టులో వర్మ పిటిషన్

ఒకే అంశంపై పలుచోట్ల కేసులు పెడుతున్నారని హైకోర్టుకు తెలిపిన వర్మ న్యాయవాది

ప్రభుత్వ న్యాయవాది విజ్ఞప్తి మేరకు విచారణ సోమవారానికి వాయిదా

## కేరళ సంప్రదాయ చీరను ధరించి ఎంపీగా ప్రియాంక ప్రమాణస్వీకారం..



- వయనాడ్ ఉపఎన్నికలో ప్రియాంకాగాంధీ ఘన విజయం
- ప్రియాంకతో ప్రమాణస్వీకారం చేయించిన స్పీకర్ ఓం బిర్లా
- ఓనం చీరను ధరించి, రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రియాంక ప్రమాణం

న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎంపీగా ప్రియాంకాగాంధీ ప్రమణస్వీకారం చేశారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు.

# వాలంటీర్లకు ప్రభుత్వం లాస్ట్ షాక్ ఇచ్చేసినట్లేనా..?



2023 సెప్టెంబర్ తోనే వాలంటీర్ల వ్యవస్థకు గడువు కాలం ముగిసింది

ఎన్నికల సమయంలో వారి జీతం రూ.5 వేల నుంచి రూ.10,000కు పెంచుతాం

ఎన్నికల సమయంలో ఇచ్చిన 10వేల రూపాయల హామీని నెరవేర్చాలనే డిమాండ్లు

ఏ ఒక్క జీవో కూడా ప్రభుత్వ రికార్డుల్లో లేదని పవన్ కల్యాణ్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో వాలంటీర్ల వ్యవస్థ పరిస్థితి అధ్వాన్నంగా అన్నట్లుగా మారిపోయింది! ఎన్నికలకు ముందు ఏపీలో వాలంటీర్లు హ్యూమన్ ట్రాఫికింగ్ కి సైతం సహకరిస్తున్నారంటూ కామెంట్లు వినిపించగా..

## మూసీ పునరుజ్జీవానికి మేం వ్యతిరేకం కాదు..
## మూసీ పేరుతో చేసిన రియల్ ఎస్టేట్‌కు వ్యతిరేకం



- కొత్తగా ఇండ్లను కూల్చబోమని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటి
- సోనియా గాంధీ తెచ్చిన భూసేకరణ చట్టం 2013ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు
- అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టలేదని నిలదీశారు

## దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం : కేటీఆర్‌కు సీతక్క సవాల్



అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనన్న సీతక్క

ఆందోళన జరుగుతున్న చోటుకే వెళ్లి అనుమతులు ఎవరిచ్చారో అడుగుదామన్న మంత్రి

హాస్టళ్లలో జరుగుతున్న వరుస ఘటనలపై కుట్ర దాగి ఉందన్న మంత్రి

## ఇసుక తవ్వకాలు, రవాణాపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



- ఇసుక రవాణాలో అదనంగా ఎటువంటి వసూళ్లు ఉండకూడదన్న సీఎం
- ఇసుక దొరకడం లేదన్న మాట ప్రజల నుంచి వినిపించకూడదని సూచన
- డిమాండ్‌కు అనుగుణంగా మరిన్ని రీచ్‌లు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశం

## విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలి
# : సీఎం రేవంత్



- హాస్టళ్లలో ఫుడ్‌పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం.. కలెక్టర్లకు కీలక ఆదేశాలు
- విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాల్లలో విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలసత్వం పనికిరాదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని సూచించారు.

హైదరాబాద్ : గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న ఘటనలు ఇటీవల వరుసగా వెలుగులోకి వస్తున్నాయి. ఒకే హాస్టల్‌లో

# జగన్ ది డైరెక్ట్ ఎటాక్..
# బాబుది ఇండైరెక్ట్ ఎటాక్...తేడా ఇదే !

ఇక జగన్ ఏమి చేసినా డైరెక్ట్ గానే చేస్తారు

ఆయన చెప్పి చేయడం అలవాటు గా చేసుకున్నారు

ఇక చంద్రబాబు విషయానికి వస్తే అంతా ఇండైరెక్ట్ గానే చేస్తారు

తాను తీసుకోబోయే నిర్ణయాలలో ప్రజలను ప్రిపేర్ చేస్తారు



అమరావతి : టీడీపీ అధినేత చంద్రబాబు ఢక్కా మెక్కీలు తిన్న నాయకుడు. ఆయన గ్రాస్ రూట్ లెవెల్ నుంచి ఎదిగి వచ్చిన నేత. ఆయన తన అర్ధ శతాబ్దం జీవితంలో రాజకీయాలను ఔపాసన పట్టేశారు. ఆయనకు రాజకీయం ఎలా చేయాలో బాగా తెలుసు అని అంటారు.

## అదానీ డీల్ మీద నోరు విప్పనున్న జగన్ ?



అమరావతి : దేశంలో అదానీ ప్రకంపనలు బలంగా ఉన్నాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ అంశం మీదనే సాగుతున్నాయి. విపక్షాలు సభలో డిమాండ్ చేస్తూంటే వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఇక ఏపీలో చూస్తే కాంగ్రెస్ వామపక్షాలు ఇదే అంశాన్ని పట్టుకుని టీడీపీ కూటమి ప్రభుత్వం మీద విమర్శలు చేస్తున్నాయి. / పీసీసీ చీఫ్ అయిన వైఎస్ షర్మిల అయితే అదానీ విషయంలో సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తున్నారు. జగన్ ప్రభుత్వం అదానీతో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయమని కూడా ఆమె కోరుతున్నారు. దీని మీద విజయవాడలో పాదయాత్ర చేసిన షర్మిల తాజాగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ని కలసి వినతిపత్రం అందించారు.

## ఆంధ్రుల సెంటిమెంట్ ప్రత్యేక హెూదా నోటి మాటనా ?



న్యూఢిల్లీ : నోటి మాట అంటే తేలికగా ఎవరైనా తీసుకుంటారు. ఇది కలియుగం. కాగితాలకు ఉన్న విలువ ప్రాణం ఉన్న మనిషి చెబితే ఉండదు. ఇపుడు ఏపీకి ప్రత్యేక హోదా విషయం కూడా కేవలం నోటి మాట అని కేంద్రం అంటోంది. / ఆ విషయాన్ని కేంద్రం హైకోర్టుకు తెలియచేసింది. ఏపీకి ప్రత్యేక హోదా అన్న హామీని కేవలం మౌఖికంగా మాత్రమే ఇచ్చామని రాతపూర్వకంగా ఇవ్వలేదని కేంద్రం హైకోర్టుకు నివేదించడం ఇపుడు సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది.

## లక్కున్నోడు.. బ్రిటన్ వ్యక్తికి రూ.1,800 కోట్ల జాక్‌పాట్!

న్యూఢిల్లీ : అదృష్టం అనేది ఎప్పుడు... ఎవరిని... ఎలా వరిస్తుందో చెప్పలేం. లాటరీ విషయానికొస్తే బంపర్ ఆఫర్ అనేది కోట్ల మందిలో ఒక్కరినే వరిస్తుంటుంది. అలాంటి అదృష్టం తమకే రావాలంటూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు అదృష్ట దేవతను ప్రార్థిస్తుంటారు. దానిలో భాగంగా క్రమం తప్పకుండా లాటరీ టికెట్లు కొంటూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. ఒక్కసారి అదృష్టం వరిస్తే అంతే. రాత్రికి రాత్రే జీవితం మారిపోతుంది. దాంతో అప్పటివరకు సాధారణ వ్యక్తులుగా ఉన్నావారు కూడా రాత్రికి రాత్రే కోటీశ్వరులుగా అవతరిస్తుంటారు. ఇదిగో ఈ బ్రిటన్ వ్యక్తి విషయంలో అదే జరిగింది. రాత్రికి రాత్రే కోట్లు గెలుచుకుని ఆ దేశంలోని సంపన్నుల్లో ఒకడిగా మారిపోయాడు. నేషనల్ లాటరీ టికెట్‌లో జాక్‌పాట్ కొట్టాడు. లాటరీ తగలడంతో ఏకంగా 177 మిలియన్ పౌండ్లు గెలుచుకున్నాడు. భారత కరెన్సీలో సుమారు రూ.1,800 కోట్లు. మంగళవారం నిర్వహించిన డ్రాలో 07, 11, 25, 31, 40 నంబర్లకు ఈ బంపర్ లాటరీ తగిలింది. బ్రిటన్‌లోనే మూడో అతిపెద్ద లాటరీ ప్రైజ్‌మనీ ఇదే. కాగా, 2022 జులై 19న జరిగిన డ్రాలో 195 మిలియన్ పౌండ్లు గెలుచుకున్న విజేత నేషనల్ లాటరీలో ప్రథమ స్థానంలో ఉన్నారు. ఇక తాజా విజేత ఈ ఏడాది సండే టైమ్స్ సంపన్నుల జాబితాలోని మ్యుజిషియన్స్ హ్యారీస్టైల్స్ (175 మిలియన్ పౌండ్లు), అడెలె (170 మిలియన్ పౌండ్లు)లను దాటేయడం గమనార్హం. కాగా, విజేత వివరాలను వెల్లడించేందుకు నిర్వాహకులు నిరాకరించారు.

## గురుకులాలు, ఆసుపత్రుల్లో ఆహార నాణ్యతను పరిశీలించేందుకు టాస్క్‌ఫోర్స్

హైదరాబాద్ : గురుకులాలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రుల్లో ఆహార నాణ్యతను పరిశీలించేందుకు తెలంగాణ ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఇటీవల గురుకులాల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూశాయి. ఈ ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలను టాస్క్‌ఫోర్స్ తేల్చనుంది. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారితో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీ ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలను తేల్చి, బాధ్యులను గుర్తించనుంది. పాఠశాల ఫుడ్ సేఫ్టీ కమిటీలో సంబంధిత పాఠశాల హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉంటారని తెలంగాణ సీఎస్ జారీ చేసిన ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వంట చేసే ముందు కిచెన్‌ను పరిశీలించి పరిశుభ్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. ఫుడ్ సేఫ్టీ కమిటీ రుచి చూశాకే విద్యార్థులకు ఆహారం వడ్డించాలి. ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు.

## రాంగోపాల్ వర్మ క్వాష్ పిటిషన్‌పై ఏజీ వచ్చి వాదనలు వినిపిస్తారు : హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వ న్యాయవాది

అమరావతి : దర్శకుడు రాంగోపాల్ వర్మ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై అడ్వకేట్ జనరల్ (ఏజీ) వచ్చి వాదనలు వినిపిస్తారని, కాబట్టి తమకు సమయం కావాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది ఏపీ హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ అభ్యర్థనకు హైకోర్టు అంగీకరించింది. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌పై సోషల్ మీడియాలో అనుచిత, అసభ్యకర పోస్టుల వ్యవహారంలో ఇక ముందు ఎలాంటి కేసులు నమోదు కాకుండా ఆదేశించాలని కోరుతూ వర్మ పిటిషన్ దాఖలు చేశారు. తనపై రాజ్యాంగ విరుద్ధంగా కేసులు పెట్టారన్నారు. ఈ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. ఒకే అంశంపై పలుచోట్ల కేసులు పెడుతున్నారని ఆర్జీవీ తరఫు న్యాయవాదులు హైకోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. వివిధ ప్రాంతాల్లో కేసులు నమోదు కాకుండా చూడాలని కోరారు. అయితే, ఏజీ వచ్చి వాదనలు వినిపిస్తారని, కాబట్టి సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరారు. ఇందుకు హైకోర్టు కూడా అంగీకరించింది. ఇదిలా ఉండగా, రాంగోపాల్ వర్మ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ క్రమంలో వర్మ ఓ వీడియోను విడుదల చేశారు. తాను కేసులకు భయపడటం లేదని వెల్లడించారు. తాను ట్వీట్స్ పెట్టిన వారికి కాకుండా సంబంధం లేని వారి మనోభావాలు దెబ్బతింటే ఈ కేసులు, సెక్షన్లు ఎలా వర్తిస్తాయని ప్రశ్నించారు. ప్రస్తుతం తాను ఓ సినిమా షూటింగ్‌లో ఉన్నానని... అందుకే విచారణకు హాజరుకాలేకపోతున్నానని తెలిపారు.

## కేరళ సంప్రదాయ చీరను ధరించి ఎంపీగా ప్రియాంక ప్రమాణస్వీకారం...

మొదటి పేజి తరువాయి

భారత రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రియాంక ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ ఓనం చీరను ధరించి ఆమె పార్లమెంటుకు వచ్చారు. సోదరుడు రాహుల్ గాంధీ ఆమెను పార్లమెంటుకు తోడ్కొని వచ్చారు. ఇటీవల వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో ప్రియాంక ఘన విజయం సాధించారు. 4.10 లక్షల భారీ మెజార్టీతో ఆమె జయకేతనం ఎగురవేశారు. ఆమెకు మొత్తం 6.22 లక్షల ఓట్లు పడ్డాయి. నాందేడ్ ఉపఎన్నికలో గెలుపొందిన కాంగ్రెస్ నేత రవీంద్ర వసంతరావ్ చవాన్ కూడా ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారాల కార్యక్రమం ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్ష సభ్యులు నినాదాలు చేస్తుండటంతో సభను మధ్యాహ్నం 12 వరకు స్పీకర్ వాయిదా వేశారు. రాజ్యసభ కూడా మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది.

## దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం : కేటీఆర్‌కు సీతక్క సవాల్

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు. సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఇథనాల్ కంపెనీకి గత ప్రభుత్వం అనుమతులిచ్చే నాటికి కంపెనీ డైరెక్టర్‌గా తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి ఉన్నట్లు తెలిపారు. ఇథనాల్ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ తనయుడు ఉన్నట్లు చెప్పారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని గుర్తు చేశారు. గతంలో గ్రామసభను నిర్వహించకుండానే ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దిలావర్‌పూర్‌కు వచ్చేందుకు కేటీఆర్ సిద్ధమా? కాదా? చెప్పాలన్నారు. హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న సంఘటనల వెనుక కుట్ర ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. కుట్రలపై విచారణ జరిపి కుట్రదారులను బయటపెడతామని హెచ్చరించారు. కుట్రలకు పాల్పడే అధికారులపై క్రిమినల్ చర్యలు పెడతామన్నారు. అవసరమైతే అధికారులను సర్వీసుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాలను ఆధారాలతో బయటపెడతామన్నారు. హాస్టళ్లలోని ఘటనల వెనుక తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.

## ఇసుక తవ్వకాలు, రవాణాపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

అమరావతి : రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు, రవాణాపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు జారీ చేశారు. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు, రవాణాపై గనుల శాఖ అధికారులతో బుధవారం సీఎం సమీక్ష నిర్వహించారు. ఇసుక రీచ్‌లలో వినియోగదారుల నుంచి ప్రభుత్వం నిర్దేశించిన తవ్వకాల ఖర్చు మాత్రమే తీసుకోవాలని, దానికి అదనంగా ఎటువంటి వసూళ్లు ఉండకూడదని పునరుద్ఘాటించారు. ఇసుక తవ్వకాలు, రవాణాను అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇసుక దొరకడం లేదన్న మాట ఎవరి నోటా వినిపించకూడదని సీఎం స్పష్టం చేశారు. రీచ్‌ల నుంచి ఇసుక తీసుకెళ్లిన ప్రతి వినియోగదారుడితో మాట్లాడి వారి అభిప్రాయాలను తీసుకోవాలని ఆదేశించారు. ఇందు కోసం వినియోగదారులకు ఫోన్లు చేసే ఐవీఆర్ఎస్‌ను రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ (ఆర్టీజీఎస్)తో అనుసంధానించాలని చంద్రబాబు ఆదేశించారు. ఇసుకకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా మరిన్ని రీచ్‌లు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. మాన్యువల్, సెమీ మెకనైజ్డ్‌గా తవ్వకాలకు అవసరమైన అనుమతులు అన్నీ తీసుకోవాలన్నారు. ఇసుక రవాణా ఖర్చులు మరింత తగ్గించేలా చూడాలని సూచించారు. రవాణా ఖర్చు తగ్గించేందుకు ఏమి చేయాలో సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. వ్యక్తిగత వినియోగానికి ఇసుక అవసరమైన వారికి ఎటువంటి ఆంక్షలు, జాప్యం లేకుండా ఇసుక లభించేలా చూడాలన్నారు. పొరుగు రాష్ట్రాలకు ఇసుక అక్రమంగా తరలించకుండా అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద నిఘా కోసం తగిన సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. ఇసుక రవాణాలో నిబంధనలను ఉల్లంఘించే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

## అదానీ డీల్ మీద నోరు విప్పనున్న జగన్ ?

మొదటి పేజి తరువాయి

లక్షల కోట్ల రూపాయల ప్రజల మీద భారం పడేలా పాతికేళ్ల పాటు ఈ ఒప్పందం అమల్లో ఉండబోతోంది అని అందువల్ల దానిని రద్దు చేయాలని ఆమె కోరారు. ఇదిలా ఉంటే మరో వైపు అదానీ పేరు అమెరికా కోర్టులో వేసిన చార్జిషీటులో లేదని అంటున్నారు. అదానీ విషయంలో అంతా క్లియర్ ఉందని ఆ సంస్థ నుంచి కూడా వివరణ వస్తోంది. ఇంకో వైపు చూస్తే వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అవినీతి చోటు చేసుకోలేదని ఆ పార్టీ నేతలు అంటున్నారు. వైసీపీ ప్రభుత్వం సౌర విద్యుత్ యూనిట్ ని రూ.2.49లకే కొనుగోలు చేశారని, దీని వల్ల ఏటా రూ.3,700 కోట్లు ఆదా అవుతుందని చెప్పారు. అదానీ సంస్థతో ప్రభుత్వం ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేదని, కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతోనే ఒప్పందం చేసుకున్నట్లుగా ఆ పార్టీ నేతలు అంటున్నారు. ఈ విషయాలు అన్నీ ఇలా ఉంటే బెంగళూరు నుంచి గురువారం తాడేపల్లికి చేరుకుంటున్న జగన్ మీడియా మీట్ నిర్వహిస్తారు అని అంటున్నారు. ఈ సమావేశంలో ఆయన ఏ ఏ అంశాలు మాట్లాడుతారు అన్నది ఆసక్తిగా మారింది. బడ్జెట్ మీద గత మీడియా మీట్ లో మాట్లాడిన జగన్ ఇపుడు ఏపీని కుదిపేస్తున్న అదానీ ముడుపుల వ్యవహారం మీద మాట్లాడుతారా అని కూడా అంటున్నారు. అదానీ ముడుపుల విషయంలో వైసీపీ నేతలు ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. ఇపుడు జగన్ ఆనాడు ముఖ్యమంత్రిగా తమ ప్రభుత్వ హయాంలో ఏమి జరిగింది అన్నది పూర్తిగా వివరిస్తారు అని అంటున్నారు. అంతే కాదు ఈ విషయంలో ఆయన ఆధారసహితంగా మాట్లాడుతారు అని అంటున్నారు. అదే విధంగా గత వారంగా ఏపీలో చోటు చేసుకుంటున్న అనేక రాజకీయ పరిణామాల మీద కూడా జగన్ స్పందిస్తారు అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే జగన్ నోటి వెంట అదానీ డీఎల్ వస్తే కనుక అది రాజకీయంగా వైరల్ అయ్యే అవకాశం ఉంది. ఇంతకీ జగన్ ఏమి చెబుతారు అన్నది చూడాల్సి ఉంది.

# వాలంటీర్లకు ప్రభుత్వం లాస్ట్ షాక్ ఇచ్చేసినట్లేనా..?

మొదటి పేజి తరువాయి



ఎన్నికల సమయంలో వారి జీతం రూ.5 వేల నుంచి రూ.10,000కు పెంచుతామని చంద్రబాబు ప్రకటించారు. / అయితే... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జీతం పెంచాలని, వారికి మంచి చేయాలని చూసినా.. వారికి సంబంధించి ఏ ఒక్క జీవో కూడా ప్రభుత్వ రికార్డుల్లో లేదని పవన్ కల్యాణ్ తెలిపారు. అనంతరం.. వీరికి సంబంధించిన జీవోల వివరాలను వైసీపీ ఎక్స్ వేదికగా విపులంగా వివరించింది. ఈ నేపథ్యంలో వాలంటీర్ల కెరీర్ పూర్తి గందరగోళంలో పడిందని అంటున్నారు. ఈ క్రమంలో వాలంటీర్లు ఇటీవల ధర్నాలు చేపట్టారు. తమను విధుల్లోకి తీసుకోవాలని.. ఎన్నికల సమయంలో ఇచ్చిన 10వేల రూపాయల హామీని నెరవేర్చాలనే డిమాండ్లు వినిపించాయి. ఈ సమయంలో వాలంటీర్లకు మరో బిగ్ షాక్ తగిలింది. అవును... తాజాగా వాలంటీర్లు ప్రతి రోజు గ్రామ, వార్డు సచివాలయాల్లో వర్రైకి కేటాయించిన యాప్ లో హాజరు చేసుకుంటారు. దీంతో... ఏపీలో వాలంటీర్ల వ్యవస్థను వాయిదాల పద్ధతిలో క్లియర్ చేస్తున్నట్లుంది అనే కామెంట్లు వినిపిస్తున్నాయి. వాస్తవానికి వాలంటీర్ల వ్యవస్థను వైసీపీ ప్రభుత్వమే రద్దు చేసిందంటూ ఇటీవల మండలిలో మంత్రి బాలవీరాంజనేయస్వామి తెలిపారు! అసలు వాలంటీర్ వ్యవస్థే లేదన్న ఆయన.. గత ప్రభుత్వం ఆ వ్యవస్థను రెన్యువల్ చేయలేదని తెలిపారు. 2023 సెప్టెంబర్ తోనే వాలంటీర్ల వ్యవస్థకు గడువు కాలం ముగిసిందని అన్నారు. అందుకే ఏపీలో వాలంటీర్లకు జీతాలు ఇవ్వడం లేదని తెలిపారు. దీంతో... 2024 లో కదా చంద్రబాబు వాలంటీర్ల వేతనాలపై హామీ ఇచ్చింది అనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో.. ఈ వ్యవస్థ 2023 సెప్టెంబర్ లోనె లేకపోతే.. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జూన్ లోనే ఫైనల్ క్లారిటీ ఇచ్చెయ్యొచ్చు కదా అని మరొకరు ప్రశ్నిస్తున్నారు. అనవసరంగా వారికి లేనిపోని ఆశలు కల్పించడం.. స్కిల్ డెవలప్ మెంట్ చేస్తామని అనడం.. స్వయంగా డిప్యూటీ సీఎం పవనె రెండు మూడు సార్లు వాలంటీర్లకు మెరుగైన కెరీర్ ఇస్తామని చెప్పడం వంటివి ఎందుకని ప్రశ్నిస్తున్నారని అంటున్నారు! దీంతో... తమ జీతం 10వేలు అవుతుందని కలలు కంటూ ఉండకుండా వాలంటీర్లు మరో ఉద్యోగాలు చూసుకోవడమే మిగిలి ఉందని సూచిస్తున్నారు పరిశీలకులు!

## జగన్ ది డైరెక్ట్ ఎటాక్.. బాబుది ఇండైరెక్ట్ ఎటాక్...తేడా ఇదే !

మొదటి పేజి తరువాయి

ఇక వైఎస్ జగన్ డైరెక్ట్ గా ఎంపీ అయిపోయారు. ఆయన ఇంట్లోనే రాజకీయం ఉన్నా జగన్ కి ఎంత వరకూ ఒంటబట్టింది అంటే జవాబు అందరికీ తెలిసిందే. ఇక జగన్ రాజకీయ వ్యూహాలు అందరికీ తెలిసిపోతాయి. ఆయన చెప్పి చేయడం అలవాటు గా చేసుకున్నారు. అలా విశ్లేషించుకుంటే కనుక జగన్ ది డైరెక్ట్ రాజకీయం అయితే చంద్రబాబుది ఇండైరెక్ట్ రాజకీయంగా అంటారు. ఇక జగన్ ఏమి చేసినా డైరెక్ట్ గానే చేస్తారు అంటారు. ఆయన ఎటాక్ డైరెక్ట్ గానే ఉంటుంది అని చెప్పాల్సిందే. ఆయన మాటలు తక్కువగా చెప్పినా చేతలలో ఆ డైరెక్ట్ గా చేసే విధానం కనిపిస్తుంది. ఉదాహరణకు చంద్రబాబుని జగన్ అరెస్ట్ చేసిన తీరుని అని చెబుతారు. అలాగే వైసీపీలో రెబెల్ ఎంపీగా ఉంటూ బాగా విసిగించిన రఘురామ క్రిష్ణం రాజు విషయంలోనూ అదే తీరుగా దూకుడు చేశారు అంటారు. ఇక ఆయన మీద థర్డ్ డిగ్రీని ప్రయోగించారు అని కూడా అంటారు. ఇవే కాదు ప్రజలకు నేరుగా నగదు బదిలీ పేరుతో డబ్బులు పంచడంలో అయినా జగన్ ది డైరెక్ట్ ఎటాక్ నే అని అంటారు. ఇక అప్పులు చేసిన లేక అవినీతి వైసీపీ హయాంలో జరిగినా అన్నీ జనాలకు తెలిసేలాగానే జరుగుతూ పోయాయి. ఇక చంద్రబాబు విషయానికి వస్తే అంతా ఇండైరెక్ట్ గానే చేస్తారు అని అంటారు. ఆయన ఏ విషయం మీద ఏమి చేయాలన్నా ముందుగా తనకు అనుకూలంగా ఉన్న పత్రికలు మీడియా ద్వారా జనాల మైండ్ సెట్ ని సెట్ చేసే ప్రయత్నం చేస్తారు అని అంటారు. అలా తాను తీసుకోబోయే నిర్ణయాలలో ప్రజలను ప్రిపేర్ చేస్తారు అని అంటారు. అలా అంతా చేశాక అపుడు ఎటాక్ మొదలెడతారు అని అంటారు. ఇలా చూసుకుంటే చంద్రబాబు ఏదీ డైరెక్ట్ గా చేయరని, అన్నీ తన అనుకూల టీవీల ద్వారా పత్రికల ద్వారా జనాలకు చెప్పించి ఆ మీదట చేస్తూంటారు అని అంటూంటారు. ఇలా ఒక డెసిషన్ తీసుకోవాలంటే ఎన్నో లెక్కలు వ్యూహాలు అన్నీ వేసుకుంటూ జనాల మూడ్ ఆ విధంగా ఉండేలా జాగ్రత్త పడుతూ అపుడు అసెంబ్లీ స్పెషల్ సెషన్ అయినా పెట్టి మరీ తాను అనుకున్నది కార్యాచరణగా చేస్తారు అని అంటారు. అయితే ఇదంతా చంద్రబాబు నేర్చిన రాజకీయ అనుభవం నుంచి వచ్చింది. జగన్ విషయం అయితే తాను అనుకున్నది చేస్తారు అని అంటారు. దాని వల్ల వచ్చే పర్యవసానాలు ఫలితాలను ఆయన అసలు ఊహించరని అంటారు. ఏది వచ్చినా రెడీ ఎదుర్కొందామన్న విధానం ఆయంది. అందుకే జగన్ ఆది నిష్ఠూరం మాదిరిగా ఎక్కువగా విమర్శల పాలు అవుతూంటారు అని విశ్లేషిస్తారు. ఎప్పటికి అయినా నిజం నిలకడ మీద తెలుస్తుంది అని జగన్ అనుకుంటారు. కానీ ఈలోగా పుణ్యకాలం గడచిపోతుంది అని అంటారు ఆయనను అభిమానించేవారు. నిజానికి రాజకీయాల్లో వ్యూహాలు ఉండాలి. ఏదీ కుండబద్ధలు కొట్టేలా ఉండకూడదు ముక్కుసూటితనం రాజకీయాల్లో అసలు పనికిరాదు. అలా చేస్తే కనుక భారీ మూల్యాలే చెల్లించాల్సి ఉంటుంది జగన్ అయితే ఇలాంటివి ఏవీ పట్టించుకోరు కాబట్టి ఎంతటి ఇబ్బందులు అయినా సిద్ధమని అన్నట్లుగా ఉంటారు.కానీ ఆయన పార్టీ జనాలు అలా ఉండరు కదా. అందుకే వైసీపీ ఒడుదుడుకులు ఎదుర్కొంటోంది. ఏది ఏమైనా రాజకీయాల్లో జగన్ చేస్తున్నది కరెక్టా అంటే పొలిటికల్ గా అది అంత కరెక్ట్ కాదేమో అని అంటారు. కానీ వైసీపీ అధినాయకుడు అలాగే ఉంటారు అని అంటారు ఆ పార్టీ వారు. సో మరి పొలిటికల్ గా వైసీపీకి వైభోగాలు పరాజయాలూ రెండూ కూడా తప్పవనీ అంటూంటారు.

## ఆంధ్రుల సెంటిమెంట్ ప్రత్యేక హెూదా నోటి మాటనా ?

మొదటి పేజి తరువాయి

ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పిన మాటలు గత పదేళ్ళుగా నేరవేరలేదు. అవి నీటి మూటలు అయ్యాయని అంతా అనుకుంటున్నదే. దీని మీద విశాఖకు చెందిన ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ హైకోర్టులో కేసు ఫైల్ చేశారు. దానికి కేంద్రం తన స్పందనను తెలియచేస్తూ నోటి మాట అని చెప్పడం పట్ల హాట్ డిబేట్ అయితే సాగుతోంది. %రూశ్రీంశీ =ముు% – 'డోజ్' డ్యూటీ ఎక్కేసిన మస్క్... ఆ పోస్టుల్లో పేర్లున్న వారికి టెన్షన్ స్టార్ట్! అయితే ప్రత్యేక హెూదా విషయంలో 2014 నుంచి కేంద్రం ఏమేమి చెప్పింది అన్నది అయిదు కోట్ల ఆంధ్రులతో పాటు దేశమంతా చూసారని అంటున్నారు. ఆనాడు ఉమ్మడి ఏపీ నుంచి ఏపీని విడగొట్టినపుడు రాజధాని కూడా లేదు. ఆర్థికంగా నిధులు అందించే నగరాలు కూడా ఏపీకి లేవు. దాంతో పాటుగా 90 వేల కోట్ల రూపాయల రెవిన్యూ లోటుతో ఏపీ ఏర్పాటు అయింది. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని నాటి యూపీఏ ప్రధాని అయిన మన్మోహన్ సింగ్ రాజ్యసభ లో కీలక ప్రకటన చేశారు. ఏపీకి ప్రత్యేక హెూదా అయిదేళ్ల పాటు ఇస్తామని ప్రధాని హెూదాలో ఆయన అధికారికంగా దేశ అత్యున్నత చట్ట సభలో చేసిన ప్రకటన అది. ప్రధాని చేసిన ప్రకటన నోటి మాట ఎలా అవుతుంది అన్నది ఇపుడు అంతా ప్రశ్నిస్తున్న విషయం. ఇక ప్రధాని అయినా ముఖ్యమంత్రి అయినా ఒక ప్రకటన చేస్తే అది జీవోతో సమానం అన్నది కూడా అంతా భావిస్తూ ఉంటారు. ఎందుకంటే వారు చెప్పేది ఎపుడూ అధికారికంగానే ఉంటుంది. అలాగే రికార్డు అవుతుంది. పైగా ప్రధాని చెప్పిన సందర్భం ఆయన ప్రసంగించిన సభ అన్నీ చూసుకుంటే కచ్చితంగా యూపీఏ ప్రభుత్వం నాడు ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పింది ఇక ఎన్నికలు రావడం ప్రభుత్వాలు రావడం పోవడం అన్నది ప్రజాస్వామ్యంలో భాగం. కేంద్ర ప్రభుత్వం అన్నది శాశ్వతం. ఒక ప్రధాని ఇచ్చిన హామీని మరో ప్రధాని ఎవరు వచ్చినా అమలు చేయాల్సిన అవసరం తప్పకుండా ఉంటుంది. అలా చూసుకుంటే నిండు సభలో మన్మోహన్ ప్రధాని హెూదాలో చేసిన ప్రకటన నోటి మాట ఎలా అవుతుంది అని అంతా ప్రశ్నిస్తున్నారు. ఇవన్నీ పక్కన పెడితే గతంలో ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వలేకపోవడానికి కారణం 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు అడ్డంకిగా మారడం అని కేంద్రం చెప్పింది. ఇపుడు చూస్తే హైకోర్టుకు ఇచ్చిన నివేదికలో మౌఖికంగా చెప్పామని తప్పించి ప్రత్యేక హెూదా రాతపూర్వక హామీ కాదని అంటున్నారు దీనిని అంతా ఆసక్తిగానే చూస్తున్నారు. ఒక దేశ ప్రధాని పార్లమెంట్ లో చేసిన ప్రకటనకు విలువ లేదా అని కూడా మేధావులూ ప్రజాస్వామ్య ప్రియులు ప్రశ్నిస్తున్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా కేంద్రం ఇచ్చి తీరాల్సిందే అని మరోసారి డిమాండ్ వస్తోంది. ఇది సున్నితమైన అంశమని భావోద్వేగాలకు సంబంధించిన వ్యవహారం అని అంటున్నారు. ఏపీ మళ్లీ పునర్ నిర్మాణం కావాలంటే ప్రత్యేక హెూదా ఇవ్వాల్సిందే అని అంతా అంటున్నారు. ప్రభుత్వం చేసినా ప్రధాని చేసిన అవి మౌఖికంగానే అయినా కూడా అధికారికమే అవుతాయి తప్ప అందులో వేరే విధంగా ఉండదని కూడా నిపుణులు అంటున్నారుద

## మూసీ పునరుజ్జీవానికి మేం వ్యతిరేకం కాదు.. మూసీ పేరుతో చేసిన రియల్ ఎస్టేట్‌కు వ్యతిరేకం

హైదరాబాద్ : ప్రజలు, పార్లమెంటును సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డే అని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి సంతకంతోనే పార్లమెంటుకు సమాధానం వెళ్తుందని పేర్కొన్నారు. అంటే ఆయనకు తెలిసి కూడా కేంద్రానికి తప్పుడు సమాచారం అందించారని మండిపడ్డారు. కొత్తగా ఇండ్లను కూల్చబోమని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటని ప్రశ్నించారు. వాళ్లు అనుభవించిన క్షోభ సంగతి ఏంటని నిలదీశారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చారని హరీశ్‌రావు తెలిపారు. చిన్న పాప పుస్తకాలు తెచ్చుకుంటా అంటే ఊరుకోకుండా.. ఇండ్లు కూల్చేశారని.. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. పరిహారం ఇచ్చినా సరే వారు పడిన బాధ పోదని అన్నారు. కట్టుబట్టలతో ఇండ్ల నుంచి బయటకు గెంటేశారని.. మూసీ విషయంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. కూలిన ఇండ్లకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తావని ప్రశ్నించారు. దుందుడుకు చర్యలతో పేదల ఉసురు తీసుకుంటున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రం పరువు తీస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. 280 కుటుంబాల ఇండ్లను కూల్చేసినమని అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఓల్డ్ మలక్‌పేట శంకర్‌నగర్‌లో ఒక ఇంట్లో 16 కుటుంబాలు ఉంటున్నాయని తెలిపారు. ఆ ఇల్లు కూల్చేసి, కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తే వాళ్లు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. మానవత్వంతో ఇండ్లు ఇస్తున్నామని పార్లమెంటుకు చెప్పారని.. మానవత్వంతో కాదు.. హక్కుగా ఇవ్వాలని చెప్పారు. ఇల్లు పొందడం నిర్వాసితుల రాజ్యాంగ హక్కు అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలి దేవత అన్నాడని.. ఇప్పుడు తల్లి అంటున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. నిజంగా ఆమె మీద గౌరవం ఉంటే సోనియా గాంధీ తెచ్చిన భూసేకరణ చట్టం 2013ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మూసీ బాధితులకు పరిహారం విషయంలో పార్లమెంటుకు చెప్పిన అంశాలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. ఎక్కడికి రావాలో ముఖ్యమంత్రి చెప్పాలని సవాలు విసిరారు. బుల్డోజర్ ఎక్కించి చంపుతా, తొక్కుతా అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాదని హరీశ్‌రావు అన్నారు. దీనికి ఎక్కడికి రావాలన్నా సిద్ధమేనని బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. టీవీ చానల్‌కు వెళ్దామా.. సచివాలయానికి రావాలా అని అడిగారు. అఖిలపక్ష సమావేశం పెట్టాలని కేటీఆర్ చెప్పారని.. తాను కూడా చెప్పానని గుర్తుచేశారు. అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టలేదని నిలదీశారు. పార్లమెంటును తప్పుదోవ పట్టిస్తున్నావని.. సోనియాగాంధీని తప్పుదోవ పట్టిస్తున్నావని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవానికి తాము వ్యతిరేకం కాదని హరీశ్‌రావు తెలిపారు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. మూసీ ముసుగులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు కొల్లగొట్టడానికి వ్యతిరేకమని చెప్పారు. మూసీ ప్రాజెక్టు ప్రారంభించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. అవాసత్వాలు చెప్పడం మీద పార్లమెంటులో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని చెప్పారు. మూసీ పేదల పక్షాన న్యాయస్థానాలకు వెళ్తామని అన్నారు. చట్టం ప్రకారం ఆ పేదలకు సాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మూసీ పేదల పక్షాన అసెంబ్లీలో కూడా పోరాడతామని స్పష్టం చేశారు. మూసీ బాధితులకు పూర్తిగా అండగా ఉంటామని.. పోరాటం చేస్తామని తెలిపారు.

## ఏపీకి మరో వందే భారత్.. కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ!



భారత రైల్వే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని సరికొత్త ట్రైన్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రతి రోజు లక్షలాది మంది ప్రయాణించే రైల్వేలో హైస్పీడ్ రైళ్లను ప్రవేశపెడుతోంది. ఇక ప్రయాణికుల ప్రయాణాన్ని మరింత వేగవంతం చేసేందుకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అన్ని ప్రాంతాలను అనుసంధానం చేసేలా రైల్వే శాఖ చర్యలు చేపడుతోంది. ఈ వందేభారత్‌కు దేశ వ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తోంది. సాధారణ రైళ్లతో పోలిస్తే ఈ వందే భారత్‌లో అధునాతన సదుపాయాలు ఉన్నాయి. టెక్నాలజీతో కూడిన రైలు. ఈ రైలుకు ఇతర రైళ్లకంటే టికెట్ ధర ఎక్కువ ఉన్నప్పటికీ డిమాండ్ మరింతగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మరికొన్ని వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లను నడిపేందుకు కేంద్రం చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో ఏపీకి మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను నడిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. విశాఖపట్నం %–% తిరుపతి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును అందుబాటులోకి తీసుకురావాలని టీడీపీ ఎంపీ, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ కోరారు. ఈ అంశంపై ఆయన రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను సైతం కలిశారు. విశాఖ– తిరుపతి మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు నడపాలని ఎంపీ మంత్రిని కోరారు. అలాగే దక్షిణ కోస్తా రైల్వే జోన్ నిర్మాణంపై కృతజ్ఞతలు తెలిపారు. వాల్తేరు డివిజన్‌ను అలాగే కొనసాగించాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రికి ఎంపీ వివరించారు. అంతేకాకుండా విశాఖ–బెంగళూరు మధ్య ప్రతి రోజు రైలు నడపాలని కోరారు. రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ శ్రీభరత్.. విశాఖ–సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు దువ్వాడలో అలాగే చూడాలని కోరారు. ఎంపీ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

# విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలి : సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి



రెండు మూడు సార్లు ఫుడ్ పాయిజన్ జరిగిన ఘటనలు కూడా ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాల్లలో విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలసత్వం పనికిరాదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఇందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా ప్రభుత్వ విద్యాసంస్థల్లో జరగుతున్న పొరపాట్లపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాశీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠినచర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే, వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయులను నియమించామని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు.వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని, అలాంటి వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## జాతీయ స్థాయి అండర్ 14 ఖోఖో పోటీలకు ఒప్పిచర్ల విద్యార్థి వీరధాసు మనోహర్ ఎంపిక

వీరధాసు మనోహర్ నీ అభినందిస్తున్న

స్కూల్ సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ పుష్పలత శివరామ్



కారంపూడి మండలం (శుభోదయం న్యూస్) : రిపోర్టర్ కె. సాగర్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 25 వ తేదీ వరకు పల్నాడు జిల్లా కారంపూడి లోని బ్రాహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అండర్ 14 బాల బాలికల 68 వ రాష్ట్ర స్థాయి ఖోఖోపోటీలు జరిగాయి.ఇందులో భాగంగా కారంపూడి మండలం ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 7 వ తరగతి చదువుచున్న వీరదాసు మనోహర్ ఉమ్మడి గుంటూరు జిల్లా కు ప్రాతినిధ్యం వహించి జిల్లా కు ప్రధమ స్థానం రావడంలో కీలక పాత్ర పోషించి మంచి క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి ఆంధ్రప్రదేశ్ ఖో ఖో బాలుర జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు విజయ లలిత తెలిపారు. వీరధాసు మనోహర్ డిసెంబర్ నెలలో మహారాష్ట్ర జరిగే అంతర రాష్ట్ర అండర్ 14 ఖో ఖో జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ ఖో ఖో బాలుర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్న రత్తయ్య తెలియజేశారు. ఎంపికైన విద్యార్థి మనోహర్ ను బుధవారం పాఠశాలలో విద్యార్థికి జరిగిన అభినందన సభ లో ఉపాధ్యాయులు ఆశా, దుర్గా దేవి,హనుమంతురావు,అబ్దుల్ రఫి, అంజిరెడ్డి, నిర్మల,రామాదేవి, సునీత కిరణ్ కుమారి బలరాం, సీతా మహాలక్ష్మి, సంధ్యా లు విద్యా కమిటీ చైర్మన్ రామకోటేశ్వరరావు గ్రామ సర్పంచ్ పుష్పలత శివరామ్ లు మరియు గ్రామస్థులు గ్రామ పెద్దలు విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం



ఎర్రగొండపాలెం, మండలం రిపోర్టర్ - వైవి నారాయణ శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్త్రీ అణిచివేతపై పోరడి, కుల వ్యవస్థను, దురాచారాలను, మూఢనమ్మకాలను దూరం చేసిన మహోన్నతుడు మహాత్మా జ్యోతిరావు పూలే గారని ఎరిక్షన్ బాబు కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ నడవాలని ఎరిక్షన్ బాబు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ వినియోగదారులకు మేలు జరుగుతుంది : ఏడి కృష్ణారెడ్డి



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): అధునాతనమైన టెక్నాలజీతో విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ వినియోగదారులకు పెనాల్టీలు లేకుండా మేలు జరుగుతుందని పామూరు ఏడి డి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని వ్యాపార సముదాయాల్లో



స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ అంతరాయాలు, విద్యుత్ సమస్యలు ఉన్న వెంటనే సంబంధిత శాఖ అధికారులకు సమాచారం వెళుతుందని అన్నారు. తొందరలో బిల్లులు కట్టే విధానానికి స్వస్తి పలికి సిమ్ కార్డ్ రీఛార్జ్ ద్వారా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ జిలానీ భాష, లైన్మెన్ షేక్ కాలేశా, నవీన్, ఎస్ఎంసి చైర్మన్ గుత్తి కొండయ్య, పలువురు విద్యుత్ సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన సంఘ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం సమాజంలో వారికి సమానత్వం కావాలని పోరాడిన మహనీయుని సేవలు వెలకట్టలేని వని వారన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు కోడిగుంపల నాయబ్ రసూల్, ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకసాని రవికుమార్, మహిళా అధ్యక్షురాలు జక్కుల వెంకటలక్ష్మి, యూత్ అధ్యక్షులు శేషం పురుషోత్తం, నేలపాటి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఈవో అరవింద రెడ్డిని పరామర్శించిన ఉప్పలపాటి, మెంటా



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మేజర్ పంచాయతీ కార్యదర్శి జి అరవింద రెడ్డి కాలికి స్వల్ప గాయమై విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా టిడిపి నాయకులు ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావులు ఆమెను పరామర్శించారు. త్వరగా కోలుకొని ఎప్పటిలాగే పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించిన వైసిపి నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన వైసీపీ నాయకులు. ఈ కార్యక్రమంలో షేక్ చాంద్బాషా బుజ్జి భాయ్, విశ్రాంత ఉపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్, గట్ల విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసులు, షేక్ కాలేశా , పటాన్ రసూల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## నేడే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పంచాంమృత అభిషేకము



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వెలసి యున్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించుచున్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం నవంబర్ 29 నఉ.7:30 ని లకు లక్ష్మీనరసింహస్వామి వారి యొక్క స్వాతి నక్షత్రం నందు స్వామివారికి ఎంతో వైభవపేతముగా పంచామృత అభిషేకము, ఫలోదక అభిషేకము జరుగును. కావున యావన్మంది భక్త మహాశయులందరూ విచ్చేసి స్వామివారి యొక్క అభిషేక కార్యక్రమంలో పాల్గొని స్వామివారి యొక్క దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి యొక్క కృపకు పాత్రులు కావలసి నదిగా ఆలయ కమిటీ వారు కోరారు.

## సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం ఆధ్వర్యంలో జంగిల్ క్లియరెన్స్



కనిగిరి జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి పంచాయతీ పరిధిలోని గుడిపాటిపల్లి కాలనీలో సర్పంచ్ కటికల రిబ్కా వెంకటరత్నం ఆధ్వర్యంలో వార్డు సభ్యులు కటికల అశోక్ పర్యవేక్షణలో రోడ్లకు ఇరువైపుగా మొలిచిన ముల్లకంపను జెసిబి సహాయంతో క్లియరెన్స్ చేపించారు ఈ సందర్భంగా గ్రామ పరిశుభ్రత లో భాగంగా రోడ్ల సుబ్రం చేయడం జరిగిందని తెలిపారు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలలో ఎలాంటి పిచ్చి మొక్కలు మోలవకుండా తగు జాగ్రత్తలు తీసుకొని గ్రామపంచాయతీ అభ్యున్నతికి తోడ్పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అశోక్, గోన ఇమ్మానియేల్, గోన సాల్మన్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పించిన ఆంధ్ర విద్యార్థి సంఘం



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్) సభ్యులు. ఈ సందర్భంగా ఆంధ్ర విద్యార్థి సంఘం కనిగిరి నియోజకవర్గం కన్వీనర్ శివ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారతీయ సామాజిక సంస్కర్త అని, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనలో, మహిళల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశాడని అలాంటి మహాత్ముని స్మరించుకోవడం మన ధర్మం అని అన్నారు. 1873 సెప్టెంబర్ 24న పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందడానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశాడని అన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలే మహిళల విద్య కొరకు పూణేలో ఒక పాఠశాలను మొదటిసారిగా ప్రారంభించడం జరిగింది. అటువంటి మహోన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయాలను వారి సిద్ధాంతాలను అనుసరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్, రాము, రబ్బాని, రవి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే

### 134 వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన - వైసిపి ఇన్చార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాదరావు (శుభోదయం న్యూస్): మహాత్మా జ్యోతిరావు పూలే 134 వా వర్ధంతి సందర్భంగా కనిగిరి వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ నివాళి అర్పించారు కనిగిరి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సమాన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు కూలే అని అన్నారు మహిళా స్వాతంత్రం కోసం సమాన హక్కుల కోసం పోరాడారని అన్నారు అలానే ప్రతి ఒక్కరికి సమన్యాయం జరిగేలా వైసీపీ ప్రభుత్వంలో జగనన్న సారథ్యంలో అందరికీ సంక్షేమ పథకాలు అందాయని అన్నారు నేడు కూటమి ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమము జరగకపోగా వైసీపీ కార్యకర్తలు సోషల్ మీడియా పై అక్రమ కేసులు బనాయిస్తూ ఆనంద పడుతున్నారని అన్నారు రానున్న రోజుల్లో ప్రజలు వారికి బుద్ధి చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్,జడ్పిటిసి కస్తూర్ రెడ్డి కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం,మాజీ ఏఎంసి చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజు,ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, మాజీ సింగిల్ విండో చైర్మన్ సురసాని మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కనిగిరి వార్డ్ సభ్యులు ,శ్రీరామ్ సతీష్, మురళి, పిసిపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్రారెడ్డి, మారెళ్ళ సర్పంచి వెంకటరావు, ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, హనుమంతులపాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి,సర్పంచి భవనం కృష్ణారెడ్డి,హాజీపురం కన్వీనర్ చిట్యాల నాగార్జునరెడ్డి, నారాయణ,గుడిపాటిపల్లి ఎంపీటీసీ పాపబత్తిని నాగేశ్వరరావు,వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎస్సీ నాయకులు తాతపూడి నాని, గంజి రవీంద్ర రెడ్డి,నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండల్ రెడ్డి,,టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతగుంట్ల కిషోర్, హెచ్ఎంపాడు నాయకులు గొబ్బిళ్ళ శీను, మహిళా నాయకులు నాగమణి, షకీలా బేగం, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## పూలేకు ఘననివాళులు అర్పించిన తెలుగుతమ్ముళ్లు




కావలి: (శుభోదయం న్యూస్) : మహాత్మా జ్యోతి రావ్ పూలే వర్ధంతి సందర్భంగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు గురువారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే



చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కావలి ట్రంక్ రోడ్డులోని మహాత్మా జ్యోతి రావ్ పూలే కాంస్య విగ్రహానికి తెలుగుదేశం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పూలే చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మధుబాబు నాయుడు, నాయుడు రాంప్రసాద్, అర్షియా బేగం, గుండ్లపల్లి శివాజీ, ఏటూరి శివ, తటవర్తి వాసు, షేక్ మస్తాన్, చిలకపాటి శ్రీనివాసులు, షేక్ షాన్ వాజ్, తిరివీధి ప్రసాద్, పల్లపు మోహన్, జనిగర్ల మనోహర్, భీమవరపు బాలాజీ, అప్పల కల్యాణ చక్రవర్తి, అబ్దుల్ ఆన్సర్, బీసీ నాయకులు, తెలుగు మహిళలు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## మెప్మా సిబ్బందితో జరిగిన సమీక్షలో పలు అంశాలపై చర్చించిన ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్): స్వయం సహాయక సంఘాల ప్రొఫైలింగ్ ప్రక్రియను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టడం జరిగిందని, సదరు ప్రక్రియలో పేట పురపాలక సంఘం మెప్మా సిబ్బంది వెనుకబడి ఉండటం పట్ల శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజులలోగా ప్రొఫైలింగ్ ప్రక్రియను పూర్తి చేసి, పట్టణాన్ని ముందంజలో నిలపాలని ప్రత్తిపాటి ఆదేశించారు. ప్రొఫైలింగ్ ప్రక్రియకు సహకరించని రిసోర్స్ పర్సన్ లను విధుల నుండి తప్పించమని సూచించారు.పని చేయని సిబ్బంది పురపాలక సంఘంలో ఏ విభాగంలో ఉన్నా, అటువంటి వారి అవసరం తనకు లేదని మెప్మా సిబ్బందిని ఉద్దేశించి హెచ్చరించారు.ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో జరిగిన సమీక్షలో కమీషనర్ పి.హరిబాబు, సి.యం.యం. ఆరీఫా సుల్తానా, సి.ఓ లు , జనసేన నియోజక వర్గ ఇన్చార్జి తోట రాజా రమేష్ , పట్టణ పార్టీ అద్యక్ష, కార్యదర్శులు సమద్ ఖాన్, మద్దుమాల రవి, అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు




సిద్ధవటం మండలం విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్ ):మండలంలోని 18 గ్రామపంచాయతీలో ఉపాధి హామీ తనిఖీల్లో భాగంగా నవంబర్,29 నుండి డిసెంబర్,5 తేదీ వరకు సామాజిక తనిఖీలు ఉంటాయని మండల కేంద్రమైన సిద్దవటం ఉపాధి హామీ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి గురువారం తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో సామాజిక ఉపాధి హామీ తనిఖీల్లో భాగంగా ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించాలని,అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో నరసింహులు, స్టేట్ రిసోర్స్ పర్సన్, భాస్కర్ హౌసింగ్ ఏఈ చెన్నయ్య,, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పాస్పోర్ట్ కనపడుటలేదు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణానికి చెందిన షేక్ ఖాసిం కస్సం పామూరు నుంచి ఒంగోలు వెళ్ళు క్రమంలో బస్సులో పాస్పోర్ట్ పోయింది. ఎవరికైనా దొరికిన (కనిపించినా) తనకు సమాచారం 9391225618 పై నెంబర్ కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## ఆంధ్ర రాష్ట్రంలో సమతా సైనిక్ దళ్ 100 సంవత్సరాలు వార్షికోత్సవం



ఎన్టీఆర్ జిల్లా: (శుభోదయం న్యూస్) : అమరావతి రాజధానిలో విజయవాడ లోని గాంధీనగర్ ప్రెస్క్లబ్ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన సమతా సైనిక్ దళ్ సౌత్ ఇండియా ఇన్చార్జ్ మేకల విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర కమిటీ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులు నేషనల్ కమిటీ అయిన నేషనల్ చీఫ్ పాటర్న్ ఉమెత్ సింగ్ గౌతం అలానే నేషనల్ ప్రెసిడెంట్ అశోక్ సాగర్ వైస్ ప్రెసిడెంట్ మరియు నేషనల్ ట్రెజరర్ రాజకుమార్ గౌతం సౌత్ ఇండియన ఇంచార్జ్ మరియు నేషనల్ సెక్రెటరీ మేకల విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఉమేష్ సింగ్ గౌతమ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులు చట్టాలు గురించి, అలానే నేషనల్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కమిషన్ కార్పొరేషన్ గురించి వీకర్ సెక్షన్ లో ఉన్న ప్రతి ఒక్క నిరుపేద వాడికి బడుగు బలహీన వర్గాల వారికి కులాలకు మతాలకు అతీతంగా సేవ చేయడానికి ఎస్ ఎస్ డి కమాండర్స్ అన్ని రాష్ట్రాల్లో సర్వీస్ చేస్తున్నారు. మన ఆంధ్ర రాష్ట్ర ఎస్ఎస్డి కమిటీ కూడా క్రియాశీలకంగా పని చేయాలని తెలియజేశారు. మేకలు విజయలక్ష్మి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులు చట్టాలు గురించి వివరిస్తూ మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంట్ లో 33% మహిళా బిల్లు ప్రవేశపెట్టగా అప్పుడున్న నాయకులు ఒప్పుకోకపోతే తన న్యాయ శాఖ మంత్రి పదవికి మహిళల గురించి రాజీనామా చేశారు అని తెలియజేయడం జరిగింది మరియు ఈ సభకు వచ్చిన ముఖ్య అతిథులు అతిథులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం గురించి మరియు అంబేద్కర్ భావజాలాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది ఈ సభకి వచ్చిన అతిథులను మేకల విజయలక్ష్మి మేమెంటోలు తో అందరికీ సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చిన వై కొండలరావు రిటైర్డ్ ఆఫీసర్ భారత్ రాజ్యాంగ పుస్తకాలు డిస్ట్రిబ్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ డి ఆంధ్ర రాష్ట్ర కమిటీ అయినా చీఫ్ జనరల్ సెక్రెటరీ అన్నెపాగ పవన్ కార్తీక్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంతోష్, వైస్ ప్రెసిడెంట్ బొడ్డు వెంకటేశ్వర్లు ,సెక్రెటరీ రాజ్ కుమార్, జనరల్ సెక్రెటరీ రాజబాబు, ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ కారల్ మార్క్స్, మరియు మహిళా కమాండర్స్ వసంత,అనిత,ప్రసన్న,ప్రవీణ, అన్నపూర్ణమ్మ, ఎస్టర్, జ్యోతి, సామ్రాజ్యం పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన 26 మంది ఆపరేషన్లకు ఎంపిక




యాడికి, నవంబర్ 28 మండల రిపోర్టర్- బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : లయన్స్ మరియు లియో క్లబ్ వారి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు వారి సహకారంతో రాయలచెరువులోని లయన్స్ క్లబ్ ఆఫీస్ నందు ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగినది. ముందుగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు చెల్లా సూర్యనారాయణ మాట్లాడుతూ మా లయన్స్ మరియు లియో క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రతినెల చివరి గురువారము ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, దీనికి బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఎంతో సహాయ సహకారాలు అందిస్తూ, వెనుకబడిన మా యాడికి మండల గ్రామ ప్రజలందరికీ ఉచితంగా ఈ కంటి ఆపరేషన్లు నిర్వహించడం నిజంగా చాలా సంతోషంగా ఉందని, ఈ శిబిరంలో ఆపరేషన్లకు ఎంపికైన 26 మందిని ఉచితముగా బస్సులో బెంగళూరుకు తీసుకొని వెళ్లి ఆపరేషన్లు చేయించి తిరిగి మరల ఉచితంగా గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని, ఈ శిబిరము నందు సేవలను వినియోగించుకున్న వారు మరి కొంతమందికి తెలియజేసి వారికి కూడా ఈ సేవలు అందేల చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెల్లా సూర్యనారాయణ రవి ప్రసాద్, సత్యనారాయణ, ప్రసాద్, ఇస్మాయిల్, శేషనందరెడ్డి, కుల శేఖర్, కత్తి రమేష్, మురళీకృష్ణ, జయరామిరెడ్డి, రాంమోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నాడు పోస్ట్ మెన్ గా..నేడు లైన్ మెన్ గా.. సామాజిక సేవలో తరిస్తున్న పోట్లదుర్తి బుజ్జయ్య



(శుభోదయం న్యూస్) : ఆయన ఒక కళాకారుడు, కళామతల్లి ముద్దుబిడ్డ, ప్రతి ఒక్కరిలో సామాజికంగా చైతన్యం తీసుకురావాలనేదే ఆయన అభిమతం,నాడు చిన్న మల్టీలెవల్ మార్కెటింగ్ ఏజెంటుగా, జపాన్ కంపెనీ ఉద్యోగిగా, పోస్ట్ మెన్ తన జీవితాన్ని ప్రారంభించి, నేడు లైన్ మెన్,సామాజిక సేవకుడిగా పోట్లదుర్తి బుజ్జయ్య జీవితాన్ని కొనసాగిస్తున్నారు...బడి పిలుస్తోంది, పొలం పిలుస్తోంది, బేటి బచావో ది బేటి పడావో, వెట్టి చాకిరి నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ఆత్మహత్యలు నివారణ, పేదరిక నిర్మూలన, సాంఘిక అసమానతలు నిర్మూలన, ప్రకృతిలోని పరిసరాల పరిరక్షణ, మానవ జన్మల సంరక్షణ ది మానవ సంబంధాల పరిరక్షణ,కోసం పనిచేస్తున్నాడు. అలాగే విద్యా, వైద్యం, ఉపాధి, న్యాయం




అనే ఈ నాలుగు అంశాల మీద రోజుకు 8ం6 గంటలు విపరీతంగా పనిచేస్తున్నాడు. ఇప్పటివరకు 9 రాష్ట్రాలు/25 జిల్లాల్లో 1400 వేదికల పైబడి తన సాహిత్యాన్ని అందరికీ పంచడం జరిగుతుంది.అంతేకాకుండా తను 225 పాటలు,45 కవితలు,5 సినిమా కథలు, 4 హరికథలు, 4 బుర్రకథలు,2 సీమాంధ్ర యుద్ధసీను పద్యాలు, 1 అంతర్జాతీయస్థాయిలో ప్రమాణ పత్రం రాసి మాట ఆటపాటలతో జనాల్లో చైతన్యం తీసుకురావడం జరిగుతుంది. వృత్తిపరంగా ఆయన ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ లైన్ మెన్ లో ఉన్నా, ప్రవృత్తి పరంగా సామాజికంగాసంగీత, సాహిత్య, సాంస్కృతిక, సృజనాత్మకత లాంటి కార్యక్రమాల్లోసమయం దొరికినప్పుడల్లా పాల్గొంటారు. మంచి కార్యక్రమాలూ చేస్తుంటారు. పదిమందికి ఏదో ఒకటి చేయాలనే తపనతో సామాజికంగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న జానపద సాహిత్య కళాకారుడు. యువతలో చైతన్యం, సేవాభావం, మంచి చేయాలనే తపనలను రేకెత్తిస్తున్నాడు. పదిమందికి సహాయకారిగా ఉంటారు. తను పుట్టిన రజక సామాజిక వర్గంలో కూడా గత 4 సంవత్సరాల నుంచి విపరీతమైనటువంటి చైతన్యం తీసుకు వస్తున్నాడు..సమాజంలో తాను చూస్తున్నటువంటి సంఘటనలు/సమస్యలు అయినను ఒక మంచి రచయితగా, కవిగా, కళాకారుడుగా, ప్రచారకళాకారుడుగా, వాగ్గేయకారుడుగా, క్రీడాకారుడిగా తయారు చేశాయనడంలో ఏలాంటి అతిశయోక్తి లేదు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం





యాడికి నవంబర్ 28 మండల రిపోర్టర్-బండారు బాలకృష్ణ. (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలో రాఘవేంద్ర కాలనీ లో గల అయ్యప్ప స్వామి గుడిలో గురువారం అయ్యప్ప స్వామి మాలదారులకు, భవాని మాలదారులకు, శివ మాలదారులకు ఆలయ కమిటీ వారు తెలియజేశారు.ఉదయం పూజారి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు దాదాపుగా 300 మంది అయ్యప్పలకు అన్నప్రసాద కార్యక్రమం హొసూర్ గ్రామస్తుడు కందే పాండురంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్నదాన అనంతరం అయ్యప్ప స్వాములు అందరూ అన్నదాత సుఖీభవ అంటూ వారిని వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అల్లుడు శ్రీధర్, పవన్, వాసు, రవితేజ,సురేష్,రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...

## అసభ్య పోస్టులు పెట్టిన వ్యక్తి జైలుకు తరలింపు

రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు ( శుభోదయం న్యూస్) :సామాజిక మధ్యమాలలో అసభ్య, అనుచిత, అభ్యంతకర పోస్టులు పెట్టిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పై దుర్భాషలాడుతూ పోస్టులు పెట్టడాన్ని గమనించిన తెలుగుదేశం కార్యకర్త ఫిర్యాదు మేరకు ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి నెల్లూరు జైలుకు తరలించిన సంఘటన చోటుచేసుకుంది . ఫిరంగిపురం మండలం బేతపూడి గ్రామానికి చెందిన మహబూబ్ సుభాని అలియాస్ మస్తాన్ వలి అలియాస్ జాన్ తన సోషల్ మీడియాలో కూటమి నేతలపై దుర్భాషలాడుతూ పోస్టులు పెట్టడాన్ని రెంటచింతలకు చెందిన టీడీపీ కార్యకర్త సిద్దయ్య గమనించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఆ వ్యక్తిపై ఈనెల 13న ఫిర్యాదు చేశాడు. గతంలో జరిగిన కేసుల్లో నిందితుడిగా ఉన్న మస్తాన్ వలిని పోలీసులు గురువారం నెల్లూరు జైలు నుంచి రెంటచింతలకు తీసుకువచ్చారు. అయితే నిందితునికి ఎవరూ జామీను ఇవ్వకపోవడంతో తిరిగి నెల్లూరు జైలుకు తరలించారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టే వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అంతేగాక ఇతర గ్రూపుల్లో వచ్చిన అసభ్య పోస్టులను షేర్ చేయరాదని, షేర్ చేసినా, కామెంట్ పెట్టినా శాంతి భద్రతలకు భంగం కలిగించినా నేరమే అని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా యువత ఇలాంటి కేసుల్లో ఇరుక్కుని వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పోలీసులు సూచిస్తున్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలు



కనిగిరి, రిపోర్టర్ జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి 134 వ జయంతి వేడుకలు కనిగిరి నియోజకవర్గంఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ నియోజకవర్గ కో ఇన్చార్జ్ జెపి రాజ్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది వారు మాట్లాడుతూ అక్షరమే ఆయుధంగా చేసుకొని తన భార్యను ఒక ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది అనేక పాఠశాలలో నెలకొల్పి అన్నగారిన వర్గాల జీవితాల్లో వెలుగులో నింపిన మహనీయుడు మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఈ 134 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున గౌరవనీయులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ తరపున సామాజిక ఉద్యమ నివాళులు అర్పిస్తున్నామని వారన్నారు.ఈ కార్యక్రమానికి మండల ఎంఆర్పిఎస్ నాయకులు బలసాని తిరుపాల్ మాదిగ వెలిగండ్ల మండల అధ్యక్షులు కుమ్మరి కుంట రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుమ్మరి కుంట దేవిడ్ మాదిగ కాలువ దాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

## జ్యోతిరావు పూలే వర్దంతి



యర్రగొండపాలెం, మండలం రిపోర్టర్ – నారయణ (శుభోదయం రిపోర్టర్) : సమసమాజ స్థాపనకోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జోతిరావ్ పూలే అని యర్రగొండపాలెం ముస్లీం యూత్ సోసైటి అధ్యక్షులు డా. ఇస్మాయిల్ అన్నారు.మహాత్మా పూలే 134 వ వర్ధంతిని యర్రగొండపాలెం పట్టాణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూమహాత్మా జ్యోతిరావు పూలే గురించి తెలుసుకోవడమంటే ఆధునిక భారతదేశ సామాజిక వ్యవస్థను తెలుసుకోవడమేనని తెలిపారు. సామాజిక వివక్షకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే అవిశ్రాంతంగా పోరాటం చేసాడని అలాంటి మహనీయుని స్మరించుకోవాడం మనవిధి అని పెర్కోన్నారు. స్త్రీలు విద్యావంతులు కావాలని పూలే భావించాడని ఆదర్శంగా ముందు తన భార్య సావిత్రిని చదివించాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్ట పోతులవెంకటేశ్వర్లు మండల అధ్యక్షుడు పండ్ల బ్రహ్మయ్య అధికార ప్రతినిధి ముటుకూరి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు జనసేన కృషి : ఆళ్ళ హరి



గుంటూరు (శుభోదయం న్యూస్) : అంటరానితనం, కుల వివక్ష లేని సమాజ స్థాపనకు , సామాజిక సమానత్వం కోసం తన తుది శ్వాస వరకు పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు జనసేన నిర్విరామ కృషి చేస్తుందని జనసేన గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. గురువారం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా హిందూ కాలేజీ కూడలిలోని అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించ్చారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన జ్యోతిరావు పూలే అట్టడుగు వర్గాల పిల్లలకు ఉచిత విద్యను అందించారన్నారు. ముఖ్యంగా మహిళోద్ధారణకు అయన చేసిన కృషి అజరామరమంటూ కొనియాడారు. దేశ చరిత్రలోనే మహిళల కోసం మొట్టమొదటి విద్యాలయాన్ని స్థాపించిన ఘనత పూలేదేనన్నారు. పూలే లాంటి మహానుభావుల స్ఫూర్తితో సమసమాజ స్థాపనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆళ్ళ హరి కోరారు. ఈ కార్యక్రమంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్ , డివిజన్ అధ్యక్షులు దళవాయి కిషోర్ , మాడుగుల నరసింహ, కాకర్ల విజయ్ , అశోక్ , నాజర్ వలి , వడ్డె సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లల దత్తత విషయంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోండి : కలెక్టర్ ఓ ఆనంద్



నెల్లూరు జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్) : జిల్లాలో అనాధ పిల్లల దత్తత ప్రక్రియలో జాప్యం జరగకుండా త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసు కోవాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులను జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఆదేశించారు.గురువారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లాలోని బాలల తో పని చేసే అన్ని శాఖల విభాగాల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని అనాధ బాలల వసతి గృహాలు జె జె యాక్టు 2015 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొని ఉండాలని లేని పక్షంలో వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.వసతి గృహల్లో ఉన్న బాలల కు సంబందించిన వివరాలు అడిగి తెలుసుకొన్నారు.ఆధార్ కార్డ్స్ లేని అనాధ పిల్లలకు విద్యాశాఖ ఐటిడిఏ సహకారం తో ఆధార్ కార్డులు ఇప్పించాలన్నారు.బిక్షాటన చేసే కుటుంబాలను గుర్తించి వారికీ కౌన్సిలింగ్ ఇచ్చి వారి పిల్లలకు ఆధార్ కార్డ్స్ చేపించి స్కూల్ లో చేర్పించాలని సూచించారు.శిశు సంరక్షణ కేంద్రాలలో ఉన్న పిల్లలకు అన్ని సౌకర్యలు అందేలా చూడాలని తెలియజేశారు.బాలల సంరక్షణ కోసం పని చేస్తున్న విభాగాలన్ని సమన్వయం తో పని చేయాలన్నారు.ఫ్యాక్టరీ లలో బాలల పనిచేస్తున్నట్లయితే పకడ్బందీగా తనిఖీలు చేసి యాజమాన్యాలపై చర్యలు తీసు కోవాలన్నారు.ఈ సమావేశం లో మహిళా శిశు సంక్షేమ అధికారి బి.హేనసుజున్ జిల్లా బాలల సంరక్షణ అధికారి.బి.సురేష్,డి ఎస్ పి సి హెచ్ రామారావు సీఐ.సి హెచ్ కృష్ణారెడ్డి కార్మిక శాఖ డీసీ ఎం వెంకటేశ్వరరావు సమగ్ర శిక్ష పి ఓ.ఉషారాణి జె జె బి సభ్యులు చెన్నయ్య చైర్ పర్సన్ మాధవి సభ్యులు నిహారిక రాజ్యలక్ష్మి శ్రీనివాసులు ఐసీపీస్ సిబ్బంది సుమలత పావనికుమారి శ్రీలక్ష్మి ఏ హెచ్ టి యు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ కార్తీక్ రీసర్వే గ్రామసభల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించండి



నెల్లూరు జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్) : రీసర్వే గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నెల్లూరు ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహాశీల్దార్లు సర్వేయర్లతో జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రీసర్వేలో రైతుల పేర్లు తప్పుగా నమోదు కావడం విస్తీర్ణం తేడా రావడం వంటి పలు రీ సర్వే సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన అర్జీలు గిరిజన సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.ఎఫ్ ల్కెన్ సర్వే పట్టా సబ్ డివిజన్ దరఖాస్తులు సర్వేయర్ లాగిన్లో పెండింగ్ ఉండకూడదన్నారు.చెరువుల ఆక్రమణల వివరాలను సేకరించి ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వాటర్ ట్యాక్స్ వసూలు చేయాలన్నారు.ప్రతిరోజూ కూడా రెవెన్యూ డివిజనల్ అధికారులు మండల స్థాయిలో పెండింగ్ అంశాలపై సమీక్ష చేయాలన్నారు.అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల పరిష్కారంపై దృష్టిపెట్టాలన్నారు. అన్ని అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీల పరిష్కారంలో సాంకేతికంగా ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.రెవెన్యూ అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేసి భూసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డిఆర్వో ఉదయభాస్కర్రావు నెల్లూరు ఆర్డీవో అనూష ఆత్మకూరు ఆర్డీవో పావని తహాశీల్దార్లు సర్వేయర్లు పాల్గొన్నారు.



## పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్



నెల్లూరు జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్) : భారతదేశ సామాజిక ఉద్యమ చరిత్రలో మహాత్మా జ్యోతిరావు పూలే స్థానం చిరస్థాయిగా నిలిచి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు.గురువారం ఉదయం కలెక్టరేట్‌లో జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనకు బాలికా విద్య కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు.ప్రతిఒక్కరూ కూడా పూలే అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ డిఆర్వో ఉదయభాస్కర్‌రావు కలెక్టరేట్ ఎవో విజయకుమార్ జిల్లా బీసీ సంక్షేమ అధికారి ప్రసూన కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.పూలేకు ఘన నివాళులు స్థానిక బాలాజీనగర్ కూడలి సమీపంలోని పూలే విగ్రహానికి పలువురు బీసీ సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దఎత్తున నేతలు పాల్గొని పూలేకు పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి ప్రసూన అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కె సుధాకర్ సూపరింటెండెంట్ బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయసాధనకు కృషి చేద్దాం జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ) : మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగిద్దామని ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని శ్రీసత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోట ఆదినారాయణ తెలిపారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జ్యోతిరావుపూలే చిత్రపటానికి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోట ఆదినారాయణ టిడిపి శ్రేణులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సామకోట ఆదినారాయణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. ఆయన పేద వర్గాలలో చైతన్యం తీసుకు వచ్చారని, అసమానతలు, అంటరానితనం లేని సమాజ నిర్మాణం కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు, బడుగు బలహీన వర్గాలు ఇప్పటికైనా ఆ మహనీయుని మార్గంలో వెళ్లి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ టి డి పి ఇంచార్జ్ జయప్రకాష్, శ్రీనివాసులు, రమణ మల్లికార్జున, శంకర, శివయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు అన్ని రంగాల్లో ఎదగాలి: పోతుల లక్ష్మీ నరసింహులు



యాడికి నవంబర్ 28 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) పద్మశాలీలు రాజకీయపరంగా మరియు అన్ని రంగాల్లో ఎదగాలని పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు పేర్కొన్నారు. గురువారం ఉదయం యాడికి మార్కండేయ స్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం పి. నరసింహులు ని శాలువాతో పద్మశాలీలు ఘనంగా సత్కరించారు. అనంతరం నరసింహులు మాట్లాడుతూ పద్మశాలీలు ప్రతి రంగంలో ఎదగాలని చేనేత వృత్తే కాకుండా పిల్లల చదువులు, ఉద్యోగాలలో, రాజకీయపరంగా ఎదగాలన్నారు.చేనేత రంగంలో ఎలాంటి సమస్యలు ఉన్నా మాకు తెలియజేస్తే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. మీలాంటి పెద్దల సహకారముతో నేను ఇంత ఎత్తు ఎదగాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కొత్త ఎర్రి స్వామి, సహాయ కార్యదర్శి జక్కా వెంకటరామయ్య,కార్యదర్శి జాన పాటి సత్యనారాయణ, యాడికి పద్మశాలి సంఘం ప్రెసిడెంట్ స్వామి, వైస్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాసులు, కోశాధికారి పణి బాబు, సెక్రెటరీ నాగ రంగయ్య, జాయింట్ సెక్రటరీ జయప్రసాద్ ప్రింటింగ్ ప్రెస్ శ్రీనివాసులు, లోక, నాగేషు, మెటికల చెన్నయ్య తదితర పద్మశాలియ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి.



మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్- వేల్పుల చిన్న గురవయ్య( శుభోదయం న్యూస్):భారతీయ సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా దళిత బహుజన భీమ్ సేన. డప్పు మరియు జానపద కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత




బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు జార్జి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని, కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళా హక్కుల కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. 1873 సంవత్సరం సెప్టెంబర్ 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు కల్పించడానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశాడు అని అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకుడుఅయ్యాడని ఆయన అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 1848 సంవత్సరంలో పూణేలొ బాలికల కోసం మొదటి పాఠశాల ఏర్పాటు చేశాడని ఆయన భార్య సావిత్రిబాయి పూలే కూడా మహిళ విద్య వ్యాప్తి కోసం ఎంతో పోరాటం చేశారని అన్నారు. అదేవిధంగా ఆయన చేతిలో గులాం గిరి అనే పుస్తకం ద్వారా బానిసత్వము నిర్మూలించాలని ఈ సమాజంలో అందరూ చదువుకోవాలి ప్రసిద్ధి చెందాలని ఆయన ఎంతో పోరాటం చేశారు. అని అన్నారు. డప్పు మరియు జానపదం కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు ఆదిరాల ఆదాము మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహిళలకు విద్యతోపాటు సమాజంలో ఉన్నటువంటి అంటరానితనాన్ని రూపుమాపడానికి ఎంతో కృషి చేశారని అన్నారు.అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురువుగా మహాత్మ జ్యోతిరావు పూలే కీర్తించబడ్డారు అని అన్నారు. బి .ఎస్.పి పార్టీ డివిజన్ కార్యదర్శి గురజాల అప్పారావు మాట్లాడుతూ ఆయన చేసిన ఎన్నో గొప్ప కార్యాలు వల్ల మహాత్మ జ్యోతిరావు పూలే అని బిరుదు రావడం జరిగిందన్నారు మహిళా విద్య కోసం, మహిళలకుసమాజంలో జరుగుతున్నదురాచారాలను రూపుమాపట కొరకు, భర్త చనిపోతే భార్య సతీసహగమనం చేయకూడదని ఎదురాడిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు మరియు జానపదం కళాకారుల సంఘం, మాచర్ల టౌన్ ప్రెసిడెంట్ మాచర్ల కాశయ్య. రాంబాబుతదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల, దుష్ఫలితాలపై అవగాహన సదస్సు




సిద్ధవటం, మండలం విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): మండలంలోని,కడప చెన్నై రహదారి, మాధవరం సమీపాన ఉన్న వాసవి ఫార్మసీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభాలపై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ గురువారం మాట్లాడుతూ ఎక్సేంజ్ శాఖ జిల్లా సూపరిండెంట్ రవికుమార్ ఆదేశాలతో మాదకద్రవ్యాల దుష్ఫలితాలు,చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి తెలియజేశామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై అమీర్ ఖాన్ ప్రిన్సిపల్ ప్రదీప్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మోతుక్కూర్ ప్రేమరి స్కూల్ లో పండ్ల పంపిణీ...



దోమ, మండల రిపోర్టర్ - విజయ్ (శుభోదయం న్యూస్):దోమ మండల పరిధిలోని మోతుక్కూర్ గ్రామంలో మన ప్రియతమ నాయకులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మోతుక్కూర్ ప్రేమరి స్కూల్ లో విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాండు, మండల ప్రధాన కార్యదర్శి ఎండీ షబ్బీర్, ఎండీ కైసార్, మెను,సండి కృష్ణయ్య,మొగులయ్య, నరేష్, చెందురయ్య,ఉపాధ్యాయుల బృందం, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కొడకంచిలో ఘనంగా 11వ అయ్యప్ప పడిపూజ మహోత్సవం ముఖ్య అతిథిగా నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి..



జిన్నారం, (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో 11వ మహా పడిపూజ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఈ యొక్క వార్షికోత్సవం శాంపిస్టిన్ అధినేత



కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది శ్రీ అయ్యప్ప మహా పడిపూజ విజయ్ గురుస్వామి ఆశీస్సులతో రాఘవేంద్ర గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొడకంచిలో ప్రతి ఏటా నిర్వహించే అయ్యప్ప పడిపూజకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఈ పూజకి ఎక్కడినుండో అయ్యప్ప భక్తులు గురు స్వాములు పాల్గొంటారని తెలిపారు. అనంతరం జిన్నారం మండల తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మరియు బొల్లారం బాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఆదినారాయణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అల్లాణి రామోజీరావు తాజా మాజీ సర్పంచ్ శెట్టి శివరాజ్ ఉపసర్పంచ్ అభిలాష్ గౌడ్ సన్నిదాన గురు స్వాములు కన్నె స్వాములు శివ స్వాములు అయ్యప్ప భక్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం..: నీలం మధు ముదిరాజ్

### జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో మత్స్య సంఘం భవనం ప్రారంభించిన నీలం మధు..



జిన్నారం, (శుభోదయం న్యూస్): మత్స్యకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.గురువారం జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ గారి ఆధ్వర్యంలో మత్స్య



సంఘం భవన ప్రారంభోత్సవం తో పాటు సత్యనారాయణ వ్రతం, కార్తీక మాస వన భోజనాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. మత్స్యకారుల ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చెరువుల్లో చేపల పెంపకానికి చేప పిల్లల పంపిణీ ప్రక్రియను ప్రారంభించిందని, మత్స్యకారుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్తీక మాసం సందర్భంగా శివ కేశవులని పూజిస్తూ ఏర్పాటు చేసిన వన బోజనాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. వన బోజనాలు ఐక్యతను సూచించడంతో పాటు మనషుల మధ్య స్నేహభావం పెంపొదిస్తుందని తెలిపారు. మనం ఐకమత్యంగా ముందుకు కదిలితేనే సమాజంలో మన జాతికి గుర్తింపు లభిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్,కాంగ్రెస్ నాయకులు ఎట్టయ్య, మండల అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, గారెల మల్లేష్, మాణిక్యరావ్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేశ్,అశోక్,గణేష్,వీరేష్, పూజరి రాజు, సాయి,శ్రీశైలం,రఘు, మహిళలు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం..: నీలం మధు ముదిరాజ్..

### శంకర్ పల్లిలో ముదిరాజ్ సంక్షేమ భవనం ప్రారంభం, హాజరైన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి..



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.గురువారం రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మున్సిపాలిటీలో ముదిరాజ్ సంక్షేమ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు పెద్దపీట వేసి ముదిరాజ్ జాతి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో కొన్ని పార్టీలు ముదిరాజులను విస్మరిస్తే కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు టికెట్లు ఇచ్చి గుర్తింపునిచ్చిందని కొనియాడారు. అసెంబ్లీలో ముదిరాజులకు అవకాశం కల్పించడమే కాకుండా స్థానిక సంస్థలలో మన ప్రాతినిధ్యం పెరిగేందుకు బీసీ కులగణనను ప్రారంభించారని గుర్తు చేశారు. బీసీ కులగనన పూర్తయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ముదిరాజుల బీసీ ల ప్రాతినిధ్యం పెరిగి రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయి అన్నారు. గత ఎన్నికల ముందు ముదిరాజులకు రాజకీయ గుర్తింపు కోసం ఐక్యంగా పోరాడిన మన జాతి బిడ్డలంతా అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఐకమత్యంతో ముందుకు కదిలితే మన హక్కులను సాధించుకోవచ్చని స్పష్టం చేశారు. మన గుర్తింపు సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి మనమంతా మద్దతుగా నిలబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులిమామిడి రాజు, శంకర్పల్లి మండలాధ్యక్షుడు తలారి మైసయ్య, అందే బాబయ్య, డాక్టర్ మద్దెల సంతోష్, రావులపల్లి నారాయణ, శ్రీకాంత్,నరేష్,జంగయ్య, రాములు, మన్నే వెంకటేశ్, లింగం, స్థానిక ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు దీక్ష దివస్ సందర్భంగా సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కంది దగ్గర దీక్ష దివస్ కార్యక్రమం

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): నేడు అనగా 29-11-2024 తేదీన శుక్రవారం ఉదయం 9:00 గంటలకు బి ఆర్ స్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కె టీ ర్ మరియు మాజీ మంత్రి హరీష్ రావు పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా బి ఆర్ స్ పార్టీ కార్యాలయం (కంది )దగ్గర దీక్ష దివస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కావున పఠాన్ చెరువు నియోజకవర్గంలోని రాష్ట్రస్థాయి నాయకులు, కార్పొరేటర్లు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గం స్థాయి ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉప సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, మార్కెట్ చైర్మన్లు డైరెక్టర్లు, జేఏసీ నాయకులు, సొసైటీ చైర్మన్ లు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ కో అప్షన్ సభ్యులు, మాజీ గుడి చైర్మన్ లు, గుడి డైరెక్టర్లు, భిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సభ్యులు, భిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, భిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సభ్యులు, భిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, మీడియా మిత్రులు, మరియు కార్యకర్తలు అందరూ హాజరు కాగలరు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదిరి పృధ్వీరాజ్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ సోమవారపు లావణ్య ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్ ) స్థానిక గౌతమ్ నగర్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం మగువ సోమవారపు లావణ్య ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం రేకుర్తి కంటి



ఆస్పత్రి వారి సౌజన్యంతో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో సుమారు వందమంది శిబిరంలో పాల్గొనగా వారికి షుగర్ మరియు బిబి టెస్టులను చేసి నేత్ర వైద్య శిబిరము లో 20 మంది వారికి ఆపరేషన్ కొరకై రేకుర్తి కంటి ఆసుపత్రికి ఆపరేషన్ కు తరలించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మగువ ప్రెసిడెంట్ సునీత, బీనా, తిరుమల,సత్తుణ, స్వరూప,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి





తెలంగాణ స్టేట్ బ్యూరో, శివకుమార్, (శుభోదయం న్యూస్): మహాత్మా జ్యోతిరావు పూలే గారి 134వ వర్ధంతి ని హెచ్.ఎ.ల్ పరిశ్రమలలో హెచ్.ఎ.ల్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్.ఎ.ల్ డీజీమ్ హెచ్.ఆర్ సూర్య కుమార్ రౌట్ విచ్చేసి పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనం అలుపెరుగనిపోరాటం చేసి, మహిళలు, బడుగు, బలహీనవర్గాలకు హక్కులు, విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని అంటరాని తనం స్త్రీలకు విద్య అవసరమని 18వ శాతాబ్దం లోనె గ్రహించి దానికోసం తన కుటుంబం తో సహా కృషి చేసిన మహనీయుడు, నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే కు ఘన నివాళి. పూలే గారిని నేటి యువతకు ఆదర్శంగా తీసుకొని నడవాల్సిన అవసరం ఎంతైనా వుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ ప్రహ్లాద్ సత్యనారాయణ,ఓబీసీ లైసన్ ఆఫీసర్ శ్రీహరి,ఓబీసీ రాష్ట్ర నాయకులు జయందర్ గౌడ్,రికగ్నైస్డ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్ , ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు,రాంచందర్, నాగార్జున, బి. యం.యస్ ప్రదానకార్యదర్శి వెంగలరావ్, శ్రీధర్, శ్రీనునాయక్,ఓబీసీ అధ్యక్షులు రవికుమార్ ముదిరాజ్,యస్.సి అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్, యస్.టి అసోసియేషన్ అధ్యక్షులు కిషన్ నాయక్, మధు, పద్మావతి,చలం, శంకర్ బాబు,క్రాంతికుమార్,నాగరాజు,రెహ్మాన్, షుకూర్,భూపాల్, ఆంజనేయులు, మహేందర్,సురేష్, కృష్ణాబాబు,జనార్దన్, నాగేశ్వర్రావు,రవీందర్,భోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) హైదరాబాద్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (గాంధీభవన్)లోఈ రోజు పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ మండలి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసనాహక సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ ఇంఛార్జి దీపక్ మున్ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ పాల్గొని ప్రసంగిస్తూ ఉమ్మడిమెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ , పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ పదవీకాలం మార్చి- 2025 తో ముగియనున్నది .అదే మాసంలో భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన తేదీలో ఎన్నికలు నిర్వహించబడుతాయి కావున ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పట్టభద్రుల, మరియు ఉపాధ్యాయ మండలి ఎమ్మెల్సీ ఓటరు మహాశయులను కోరినా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ఈ ప్రజా ప్రభుత్వానికి మరింత అండగా ఉండడానికి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి, ఉపాధ్యాయులకు ఏదైనా సమస్యలు త్వరితగతిన పరిష్కరించదానికి శాసన మండలికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,ఉత్తమ్ కుమార్ రెడ్డి, సితక్క,తెలంగాణ ప్రదేశ్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఐదు వేల ఆర్థిక సాయం మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రిన్సీ స్టడీ సెంటర్ నిర్వాహకులు మొగులయ్య వాల్ల వదిన కర్రోళ్ల రుక్మిణి (40) లక్మపూర్ గ్రామంలో గురువారం తెల్లవారు జామున గుండె పోటుతో చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి మొగులయ్య కుటుంబానికి అధర్య పడద్దని మనోధైర్యం కల్పించి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.అలాగే ఎల్లారెడ్డి మండలంలోని పెద్దరెడ్డి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నారగౌడ్ వదిన విజయమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ విజయమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నారగౌడ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయనతోపాటు మాజీ జడ్పీటీసీ సామెల్, అడవి లింగాల యూత్ అధ్యక్షుడు కొరంపల్లి శ్రీనివాస్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నగేష్, లక్ష్మాపూర్ గ్రామ అధ్యక్షుడు సాయిలు, సిద్దయ్య, పెద్ద రెడ్డి గ్రామ అధ్యక్షుడు యాసిన్, లక్ష్మీకాంత్, పాండు, వడ్ల శ్రీను, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి వెల్లుట్లపేట గ్రామానికి చెందిన గణపతి వాళ్ల కుటుంబీకులు చిన్న ఆత్మకూరు గ్రామ బత్తుల భారతి గారి నూతన గృహం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ.ఆయనతో పాటు పి ఏ సి ఎస్ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వార్డు మెంబర్ బల్ వీర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవిద్య చదువుతున్న ఇస్లావత్ శ్రావ్య అనుమానస్పద మృతికి కారణమైన నేరస్తులను కఠినంగా శిక్షించాలి

ఆల్ ఇండియాలో లాయర్స్ యూనియన్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్) ఈకార్యక్రమంలో భాగంగా గోదావరిఖని చౌరస్తాలో క్యాండిల్ తో శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇచట రాష్ట్ర ఉపాధ్యక్షులు చందాల శైలజ గారు మాట్లాడుతూ మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న ఆకృత్యాలను ఖండిస్తూ న్యాయ విద్యార్థిపై జరిగినటువంటి దమనకాండము నిరసిస్తూ శ్రావ్య మృతికి కారణమైనటువంటి నిందితులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించేలాగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆసంపల్లి రవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమటెంకి శ్రీనివాస్ మరియు ఉపాధ్యక్షులు ఎరుకల ప్రదీప్ కుమార్ గొషిక ప్రకాష్ సానం మురళి నాగలక్ష్మి రజిత సుజాత సంతోష్ దాదా సలాం దూడపాక లింగుస్వామి ధరణి తదితరులు సంఖ్యలో తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే కు నివాళులు అర్పించిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్) : దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు అని మహాత్మా జ్యోతిబా పూలే,వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత, బహుజన, మహిళా వర్గాల అభ్యున్నతి కోసం,మహాత్మా పూలే కార్యాచరణ మహొన్నతమైనదని రామగుండం మాజీఎమ్మెల్యే కోరుకంటి చందర్అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. స్దానిక రాజేష్ దియేటర్ సమీపంలోనీ పూలే విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చందర్ పూల మాల వేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహనీయులు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు నూతి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పోరేటర్ బాదె అంజలి,నాయకులు అచ్చే వేణు, బోడ్డుపల్లి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, మెడిసదానందం, సట్టు శ్రీనివాస్, నీరటి శ్రీనివాస్, తిమ్మెతి, ధర్మాజీ కృష్ణ, ఆర్శనపల్లి శ్రీనివాస్, ఆవునూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- నిజాంసాగర్ మండలం పోలీస్ స్టేషన్ కు నూతనంగా ఎస్సైగా శివకుమార్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఆ సాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మద్యం తరతరాలు వాటిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి ఘనంగా స్వాగతం పలికి నిజాంసాగర్ ఎస్సైగా సుధాకర్ కు స్వాగతం పలికారు.

## జ్యోతిరావ్ పూలే 134వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మౌలాన్ ఖేడ్ గ్రామంలో స్కూల్లోభారతదేశ ఆధునిక యుగ వైతాళికుడు, దేశ ప్రప్రథమ సామాజిక తత్వవేత్త, గాంధీ కంటే ముందే మహాత్మునిగా జన నీరాజనాలందుకున్న విశిష్ట మూర్తి జ్యోతిరావు పూలే. 134వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోస్కూలో కుసుల కంటి సాయిలు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే జీవితంలో చేసిన ఉద్యమాలు పోరాటాల గురించి వివరిస్తూ సమాజంలోని కుల వివక్షపై తనదైన అభిప్రాయాలు ఏర్పరచుకొని మిగిలిన వాళ్ళ కంటే తాము ఉన్నతులమన్న బ్రాహ్మణుల వాదనను ఖండించ సాగారు. శూద్రులు, అతి శూద్రులు కలిసి కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని జ్యోతిరావు పూలే కోరారు. చైతన్యం రగిలించారు. కుల వ్యవస్థను బానిసత్వం గా పరిగణిస్తూ కుల వ్యవస్థకు వ్యతిరేకంగా గులాంగిరి వంటి ఎన్నో పుస్తకాలు రాశాడు. నిమ్న కులాల వాళ్లలో ఆత్మవిశ్వాసం ఆత్మగౌరవం పెంపొందించే విధంగా జ్యోతిబా పూలే కృషి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ బేల సార్ భవన నిర్మాణ కార్మిక సంఘం విలేజ్ ప్రచార కార్యదర్శి పిట్ల హనుమంతు, పుట్ల చంద్రశేఖర్, పల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందనలు బీఎండబ్ల్యూఓ దయానంద్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్):- జిల్లా స్థాయిలో జరిగిన శకుముకి సైన్సు సంబరాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన లింగంపేట్ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులను జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి దయానంద్ అభినందించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయిలో ఎంపికైన లింగంపేట్ మైనార్టీ గురుకుల పాఠశాలకు చెందిన పి రాహుల్ పదవ తరగతి, అబ్దుల్ రెహమాన్ 9వ తరగతి, ముఖేష్ 8వ తరగతి విద్యార్థులు నేడు కామారెడ్డి జిల్లా స్థాయి సైన్స్ చెకుముకి సంబరాలలో పాల్గొని తమ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జిల్లాలోని ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆర్ఎల్సీ కిరణ్ గౌడ్ ప్రిన్సిపాల్ పి వెంకట రాములు, పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేస్తూ, రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## ఆర్టీసీ బస్టాండ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి మున్సిపల్ చైర్మన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్) :- ఎల్లారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కాంట్రాక్టర్కు సూచించారు. మున్సిపల్ నిధులతో నిర్మిస్తున్న ఆర్టీసీ బస్టాండ్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నీలకంఠం, అల్లం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వైబోవహితంగా, శ్రీ మంగళ గౌరీ సమేత, నిత్యపూజేశ్వర శివపార్వతుల కళ్యాణం

లయ కారుని సేవలో అతి కారి కృష్ణ



సిద్ధపటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): మండలంలోని, మాధవరం,1 గ్రామం ఎస్ కే ఆర్ నగర్, రామాలయంలో మంగళ గౌరీ,సమేత, నిత్య పూజ్యుల శివపార్వతుల కళ్యాణం గురువారం, వైబోవ హితంగాజరిగింది,గణపతి పూజ,, పుణ్యాహ వచనం, రక్షక బంధనం, కంకణదార, జిలకర బెల్లం,కన్యాదానం, పూజా కార్యక్రమాలు జరిగాయి కళ్యాణ మహొత్సవానికి ముఖ్యఅతిథిగా లయ కారుని సేవలో నియోజకవర్గ నాయకులు అతికారి కృష్ణ పాల్గొన్నారు ఆలయ సంప్రదాయాలతో ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించి స్వామివారి విశిష్టత గురించి ఆలయ అర్చకులు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివపార్వతుల కళ్యాణ మహొత్సవం తిలకించడం అదృష్టమని కూటమి ప్రభుత్వం వచ్చాక పురాతన దేవాలయాలు మెరుగుపడుతున్నాయని పవిత్రమైన తిరుమలలో గత వైసిపి ప్రభుత్వం లో ఎన్నో అరాచకాలు జరిగాయని మా ప్రభుత్వానికి శివపార్వతుల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కళ్యాణానికి పెద్ద ఎత్తున మహిళలు రావడం చాలా సంతోషమని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంజి సుబ్బరాయుడు, మునగపాటి సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు, కూటమినేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగి ఉండాలి - : సీఐ ప్రభాకర్ రావు






ఎర్రగొండపాలెం మండల రిపోర్టర్ వైవి నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో సీఐ ప్రభాకర్ రావు గారి అధ్యక్షతన విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సీఐ ప్రభాకర్ రావు గారు మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహనతో ఉండాలని, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అనవసర గొడవలలో దూరి కేసుల పాలవ్వకూడదని విద్యార్థులకు తెలిపారు..ఎస్సై చౌడయ్య గారు మాట్లాడుతూ.. సోషల్ మీడియా పట్ల అవగాహనతో ఉండాలని, గొడవలు, నేరాల పట్ల దూరంగా ఉండాలని ముఖ్యంగా విద్యార్థినులు ఎటువంటి ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. విద్యార్థులు స్నేహ భావంతో మెలగాలని, బైక్ లను ర్యాష్ గా నడపకూడదని, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని, అనవసర కేసులలో ఇరుక్కోవద్దని హెచ్చరించారు..కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కనిగిరి అటవీ రేంజ్ లో పర్యటించిన ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ చీఫ్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చిరంజీవి చౌదరి



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాదరావు (శుభోదయం న్యూస్): వి . సి . సి . ఎ ఫ్ హెచ్.వో.ఎఫ్.ఎఫ్ ఏ.పి చిరంజీవి చౌదరి ప్రకాశం డివిజన్లోని కనిగిరి రేంజ్లో పర్యటించి కనిగిరి రేంజ్ కార్యాలయ ఆవరణ, ఆర్.ఎన్.గోడౌన్లు, నివాస గృహాలను పరిశీలించారు. అనంతరం కనిగిరి పరిధిలోని కాంప్లెక్స్లో హెచ్.వో.ఎఫ్.ఎఫ్ మామిడి మొక్కను నాటారు. తదనంతరం గౌరవనీయులైన పి.సి.సి. ఎఫ్ హెచ్.వో. ఎఫ్.ఎఫ్ 2018 సంకవరం వి.ఏస్. ఏస్ 100 హెక్టార్ల ఎన్ .టి. ఎస్.హెచ్ ప్లాంటేషన్ను సి.ఏ కింద నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్ ఏర్పాటుకు బదులుగా క్షీణించిన ఆర్.ఎఫ్ లో పెంచారు. అనంతరం కనిగిరి ఈటీఐని పరిశీలించారు.పి ఆర్ ఎల్. కనిగిరి పరిధిలోని హాజీపురం ఆర్ఎఫ్లో హెచ్డిఎఫ్సి బ్యాంక్ ద్వారా ప్లాంటేషన్ పెంచిన సిఎస్ఆర్ పథకాన్ని సిసిఎఫ్ సర్ పరిశీలించారు. ప్లాంటేషన్లో వారు మియావాకీ ప్లాంటేషన్ను కూడా పెంచారు మరియు మియావాకీని పెంచడానికి వారి కృషిని అభినందించారు.పి ఆర్ ఎల్. కనిగిరి పరిధిలోని హాజీపురం ఆర్ఎఫ్లో హెచ్డిఎఫ్సి బ్యాంక్ ద్వారా ప్లాంటేషన్ పెంచిన సిఎస్ఆర్ పథకాన్ని సిసిఎఫ్ సర్ పరిశీలించారు. ప్లాంటేషన్లో వారు మియావాకీ ప్లాంటేషన్ను కూడా పెంచారు మరియు మియావాకీని పెంచడానికి వారి కృషిని అభినందించారు.ఈ పర్యటనలో ఆంధ్ర ప్రదేశ్ పి.సి.సి. ఎఫ్ చిరంజీవి చౌదరి, గుంటూరు కంజెర్వేటర్ విశ్వనాధరాజు, డి. ఎఫ్.వో హిమ శైలజ,డి. ఎఫ్.వో ఏస్.ఎఫ్ రాజశేఖర్,సబ్ డి. ఎఫ్.వో శ్రీనివాస్,కనిగిరి రేంజ్ అధికారి ఉమా మహేశ్వర రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో హనుమద్రి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్): రామాయంపేట మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే 134 వర్ధంతి వేడుకలు అన్ని సబండవర్గాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిబాపూలే అణగారిన సమాజ అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేసిన గొప్ప సంఘసంస్కర్త ఆయనన్నారు. సమాజంలో స్త్రీలు నిరక్షరాస్యులుగా మారితే ఈ సమాజం ఎలా అభివృద్ధి చెందుతుందని స్త్రీల కొరకు సంస్కరణలను తయారుచేసి తన భార్యను కూడా చదివించి ఒక ఉపాధ్యాయురాలుగా తీర్చి దిద్దిన మహానీయుడన్నారు. ఆయన సమాజం కోసం దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజల వారి హక్కుల కోసం పోరాడిన నాయకుడన్నారు. నేటి యువతరం సమాజంలో ఆయన నడచిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు శంకర్ గౌడ్,భానుచందర్,,బిజెపి ఎమ్మెల్యే పంజా విజయ్ కుమార్,పోచమ్మల అశ్విని శ్రీనివాస్, పాతూరు రాజు .మెట్టు గంగారం, ,జహీరోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లోనే బాలిక అదృశ్యం కేసును చేదించిన పోలీసులు



నెల్లూరు జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్) : నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో బుధవారం నాడు ఓ బాలిక మిస్సింగ్ కేసును ఆత్మకూరు పోలీసులు 24 గంటల్లో చేదించారు. పూర్తి వివరాల్లోకి వెళితే బాలిక మిస్సింగ్ కేసును 24 గంటల్లో చేధించి బాలికను వారి తల్లిదండ్రులకు అప్పగించి నెల్లూరు జిల్లా ఆత్మకూరు పోలీసులు ప్రజలచేత శభాష్ అనిపించుకున్నారు అంతేకాకుండా ప్రజల ప్రశంసలు సైతం అందుకున్నారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన ఓ మైనర్ బాలిక స్థానిక సెయింట్ మేరీస్ స్కూల్లో 8వ తరగతి చదువుతోంది. బుధవారం మధ్యాహ్నం స్కూల్లో టీచర్ మందలించడంతో మనస్థాపానికి గురైన బాలిక స్కూల్ నుండి వెళ్లిపోయింది. సాయంత్రం ఎంతకీ బాలిక ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు స్కూలుకు వెళ్లగా అక్కడ కూడా కనిపించలేదు. దీంతో తెలిసిన ప్రదేశాల్లో గాలించిన ఫలితం లేకుండా పోయింది. దీంతో వారు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి బాలిక కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు గురువారం నాడు ఉదయం బాలికను ఉదయగిరిలో గుర్తించి స్టేషన్ కు తీసుకొచ్చారు. బాలికను అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్కూల్లో ఏదైనా ఇబ్బంది కలిగితే తల్లిదండ్రులకు చెప్పాలని బాలికకు పోలీసు అధికారులు నచ్చజెప్పారు. తల్లిదండ్రులకు సమాచారం అందజేసి బాలికను వారికి అప్పగించారు. దీంతో అదృశ్యం కేసును 24 గంటల్లో చేధించి బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించడంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైసిపి నేతలు అక్రమంగా మట్టి తవ్వారని టిడిపి నేతల ఆరోపణ

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన అధికారులు




యాడికి నవంబర్ 28 మండల రిపోర్టర్-బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : మండల పరిధిలో వైసిపి నేతల లే అవుట్ కోసం అక్రమంగా మట్టితోవ్వారని టిడిపి నేతలు ఆరోపించారు. మండలంలోని పెద్ద పేట సంజీవరాయుని మాన్యంలో అక్రమ మట్టి దందాపై గురువారం సంబంధిత అధికారులతో పాటు తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. దాదాపు 1.20ఎకరాలలో మట్టిని అక్రమంగా తవ్వినట్లు గుర్తించారు. అయితే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు తవ్వకాలు చేసినట్లు ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి పిలిపించి విచారించగా అక్రమ మట్టి తవ్వినట్టు నిజ నిరూపణ అయితే ప్రభుత్వ చర్యలకు కట్టుబడి ఉంటానని బొంబాయి రమేశ్ నాయుడు తెలిపారు. అనంతరం తహసిల్దార్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ అక్రమ మట్టి తవ్వకాలపై నిజా నిజాలు పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతానన్నారు.

## సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు ఆదర్శంగా తీసుకోవాలి

### డిబిఎస్ ఎస్ ఎస్ వ్యవస్థాపకులు కుక్కమూడి ప్రసాద్



మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్- వేల్పుల చిన్న గురవయ్య( శుభోదయం న్యూస్): ఈ దేశంలో మహాత్మ జ్యోతిరావు పూలే అందించిన సేవలు మరువలేనివని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ అన్నారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త రచయిత సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి,ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పిస్తూ జోహార్ మహాత్మ జ్యోతిరావు పూలే కొనసాగిస్తాం పూలే ఆశయాలు వర్ధిల్లాలి పూలే ఆశయాలు అంటూ నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం బడుగు బలహీన వర్గాల హక్కులకోసం వారి అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, సమాజంలోని అంటరానితనం , కుల నిర్మూలన కోసం పోరాటం చేసిన సంఘసంస్కర్త సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ప్రతి ఒక్కరు వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు బీసీ సంఘం మాచర్ల నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలుకొరదల జ్యోతి మాట్లాడుతూ దళిత బహుజనులు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకొని స్త్రీ విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని నమ్మి మహిళలు చదువుకోవటానికి మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే జీవితాన్ని ధార పోసిన మహనీయులు అని వారి కృషి ఎనలేనిదని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ చర్మకారుల సంఘం వ్యవస్థాపకులుకందుల రవికుమార్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను కొనసాగించినప్పుడే సమాజంలో అభివృద్ధి సాధ్యపడుతుందని అలాంటి మహనీయులలో మహాత్మ జ్యోతిరావు పూలే ఒకరని వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ బీసీ సంఘం మాచర్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొరదల జ్యోతి,బాబుజగ్జీవన్ రామ్ చర్మకారుల సంఘం వ్యవస్థాపకులు కందుల రవి,సీనియర్ దళిత నాయకులు కలివెల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## దోర్నాల నుండి పెద్ద బొమ్మలాపురం వరకు రోడ్డు పనులు ప్రారంభం



దోర్నాల, మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): దోర్నాల మండలంలోరహదారులు బాగుపడుతున్నాయి. నూతనంగా రహదారులు వేయడం పాత రహదారులు మరమ్మతులు చేయడం వలన ప్రయాణికులు కష్టాలు గట్టెక్కుతున్నాయి. దోర్నాల మండలం నుండి పెద్ద బొమ్మలాపురం రోడ్డుకు ప్రభుత్వము మూడు కోట్లు మంజూరు చేయడంతో పనులు చేపట్టారు. పెద్దదోర్నాల నుండి పెద్దబొమలాపురానికి 'మధ్య చిన్న కొండ ఉంది. గతంలో కాలినడకన ఆ కొండను దాటి బొమ్మలాపురం వాస్తవ్యులు పెద్ద దోర్నాల చేరుకునేవారు . ఆ రోడ్డు కేవలం 6 కిలోమీటర్లు మాత్రమే ఉండేది. ఇరుకుగా ఉండే ఆ రోడ్డును పెద్దగా చేస్తే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని, ప్రయాణం తగ్గుతుందని వాహనాలు తిరగటానికి వ్యవసాయ కార్యక్రమాలకు అన్ని విధములుగా బాగుంటుందని ,భావించిన నూతన తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వము, రహదారి నిర్మాణానికి నడుం బిగించింది. ఈ కార్యక్రమం వలన రైతులు మరియు ప్రయాణికులు ఎంతో సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

## : పూలే ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి : డాక్టర్ చప్పిడి




స్టేట్ బ్యూరో, ఆచంట ఆనంద్ దక్షిణా మూర్తి, (శుభోదయం న్యూస్ ): మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని స్త్రీలను గౌరవించాలనిఅలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరావు అన్నారు. అలయన్స్ క్లబ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు పెంకె గోవిందరాజు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ పద్మా రామ్ అధ్యక్షులు పెంకె శివకుమార్ మేము సైతం అధ్యక్షులు గణేష్ రీజన్ చైర్ పర్సన్ సుభద్ర పాల్గొనగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 19వ శతాబ్దము లోనే మహాత్మా అని పిలిపించుకున్న తొలి సంఘసంస్కర్త ఈయన మహారాష్ట్రలో 1890నవంబర్ 28న పరమపదించారు. సత్య సోదక్ సమాజం స్థాపించి జ్యోతిరావు పూలే అంటరానితనం కుల నిర్మూలనకు ఎంతో కృషి చేశారు 19వ శతాబ్దంలోనే ఆడవాళ్లు కచ్చితంగా చదువుకోవాలని చెప్పేసి తొమ్మిది సంవత్సరాల వయసు ఉన్నసావిత్రిబాయి పూలేని వివాహం చేసుకొని ఆమెకు విద్య బుద్ధులు నేర్పించి తొలి మహిళా ఉపాధ్యాయురాలు గా తయారుచేసి స్త్రీ జనోద్దరణ కు ఎంతో కృషి చేశారు పూలే వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి రైతులకు కూడా ఎంతో మేలు చేశారు కార్యక్రమంలో డాక్టర్ రెడ్డి నాగమణి భవాని హరిత గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రంథాలయ అధికారి మహబూబ్ బాషా కు ఘన సన్మానం



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని పెనుగొండ పట్టణం లోని గ్రంథాలయం అధికారి మహబూబ్ బాషా ఉత్తమ గ్రంథాలయం అధికారిగా ఎంపిక కావడంతో పట్టణ ప్రజలు, గ్రంథాలయం పాఠకులు గురువారం ఘనంగా సన్మానించారు. గ్రంథాలయం కార్యాలయంలో మొదట జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పెనుకొండ గ్రంథాలయ పాఠకులు ఉత్తమ గ్రంథాలయ అధికారి మహబూబ్ బాషాని ఘనంగా సన్మానించారు. మొదటగా గ్రంథాలయంలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీసత్యసాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ భాషా ఉత్తమ గ్రంథాలయ అధికారి మహబూబ్ భాషాను ఘనంగా సన్మాచించారు. జాబిలి చాంద్ బాషా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ చేతులు మీదుగా ఆగస్టు 15న మహబుబ్ బాషా ఉత్తమ గ్రంథాలయ అధికారిగా అవార్డు తీసుకోవడం జరిగింది. మహబూబ్ బాషా విధి నిర్వహణలో గ్రంథాలయానికి విచ్చేసే పాఠకులకు మర్యాదపూర్వకంగా వారితో ప్రవర్తిస్తూ పాఠకులకు, విద్యార్థులకు, ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచుతూ అవసరమయ్యే వాటిని క్రమంగా అందుబాటులో ఉంచేవారని గ్రంథాలయాలను పరిశు భ్రంగా ఉంచడంలో శ్రద్ధ చూపేవారని అవార్డు లభించడం ఎంతో గర్వకారణం అని అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఉత్తమ గ్రంథాలయ అధికారి మహబూబ్ బాషాని సన్మానించి ప్రోత్సాహించడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. మహబూబ్ బాషా చాలా వినయ సంపన్నుడు,మంచిస్వభావి,గ్రంథాలయంలోని పుస్తకాలను పరిరక్షింంక్షిచడం ,ప్రాచీన గ్రంథాలను బద్రపరచడం. పాఠకుల యొక్క సంఖ్యను పెంచడంలోనూ గ్రంధాలయం పరిశుభ్రంగా ఉంచడంలో గ్రంథాలయాన్ని విద్యార్థులకు ఉపయోగ కరంగా మలచటంలోను,పాఠకుల ఆదరణ పొందడం లోను, పాఠకులకు అందుబాటులో కావాల్సిన పుస్తకాలని భద్ర పరచడంలోను. నియమ నిబంధనలను పాటిస్తూ గ్రంథాలయయాన్ని అన్ని విధాలుగా ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావటంలో చాలా కృషిచేసేవారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ మూర్తి మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,కె.నంజుండ ఎన్ హెచ్ ఆర్ సి, జిల్లా ప్రెసిడెంట్, ఇమ్రాన్,ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల కన్వీనర్ ఎం పెద్దన్న,టి రామాంజనేయులు, హరీష్ నారాయణ, జాఫర్ వలి,పాన్ భాష,ఎల్ఐసి ప్రతాపరెడ్డి, శివ, నరసింహులు, గ్రంధాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## నా ప్రాణం నిలబెట్టిన డాక్టర్లకు ధన్యవాదాలు: పాస్టర్ మాగులూరి ప్రసాద్

### మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో మహా అద్భుతం...

### చనిపోయాడనుకున్న వ్యక్తి తిరిగొచ్చి

### డాక్టర్లకు ధన్యవాదాలు చెప్పిన వైనం..



మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్- వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్): నా ప్రాణం నిలబెట్టిన మాచర్ల ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ కెపి.చారి,డాక్టర్ మురళి,డాక్టర్ సురేష్ మరియూ హెడ్ నర్స్ సుందరి,స్టాఫ్ నర్స్,వైద్య సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మాచర్ల పట్టణంలోని 31వ వార్డుకు చెందిన పాస్టర్ మాగులూరి ప్రసాద్ అన్నారు. ఈ నెల 19వ తేదీ ఉదయం ప్రసాద్ తీవ్రమైన ఆయాసం,గుండె నొప్పితో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. అప్పటికే ఆయాసం,గుండె నొప్పి ఎక్కువ కావడంతో స్పృహ కోల్పోయి పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆశలు వదులుకొని వారి వారి బంధువులకు ఫోన్లు చేసి బ్రతికే ఛాన్స్ లేదని చెప్పుకోవడం జరిగింది. ఆరోజుఅందుబాటులో ఉన్న బందువులు అప్పటికే పెద్దసంఖ్యలో ఆసుపత్రికి చేరుకున్నారు. అయితే డాక్టర్లు వెంటనే చికిత్స మొదలుపెట్టి నోట్లో పైపులు వేసి యాంబు తో ఇంటిబేటర్ చేసి తిరిగి స్పృహలోకి తెచ్చారు దీంతో మహా అద్భుతం జరిగినట్లయింది. ఆశలు వదులుకున్న కుటుంబ సభ్యులు,బందువులు ఒక్కసారిగా షాక్ నుండి తేరుకొని ఆనందం వెలిబుచ్చారు. ఆ తరువాత మెరుగైన వైద్యం కోసం వెంటనే 108 అంబులెన్స్ లో నరసరావుపేటకు తరలించగా కుటుంబ సభ్యులు అక్కడ మహాత్మాగాంధీ హాస్పిటల్లో చేర్పించారు. అక్కడ చికిత్స పొంది గురువారం సాయంత్రం క్షేమంగా మాచర్లకు తిరిగి వచ్చి ఇంటికి వెళ్ళకుండానే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళి వైద్యం అందించి ప్రాణం నిలబెట్టిన డాక్టర్ కెపి చారి, డాక్టర్ మురళి, డాక్టర్ సురేష్,హెడ్ నర్స్ సుందరి,స్టాఫ్ నర్స్ అన్నమేరి,ఆరోజు వైద్యసేవలు అందించిన వారందరికీ పేరుపేరునా ప్రసాద్,ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో డీసీహెచ్ డాక్టర్ రంగారావు హాస్పిటల్లో ఉండడంతో జరిగిన విషయం తెలుసుకొనిడాక్టర్లను,వైద్య సిబ్బందిని అభినందించారు.

## ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

### - సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో పేర్కొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి







కావలి: (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో వివిధ హాస్పిటల్లో చికిత్స పొందిన 15 మందికి సంబందించిన రూ. 26,89,866 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి పెద్దదిక్కుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలబడుతున్నారని తెలిపారు. కావలి నియోజకవర్గం లో ఇప్పటివరకు 87 మందికి రూ. 74,60,477 చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, బండి అమర్ రెడ్డి, తిరువీధి ప్రసాద్, దేవరకొండ శ్రీను, జనిగర్ల మనోహర్, దావులూరి దేవకుమార్, భీమవరపు బాలాజీ, ఆది యాదవ్, తదితరులు పాల్గొన్నారు..

## ఫ్యూచర్స్ అండ్ ఎక్స్‌పైరీ డేట్.. భారీ నష్టాలతో ముగిసిన ఇండెక్స్‌లు



మంత్లీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ఎక్స్‌పైరీ డేట్ కూడా జత కలవడంతో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ ఒక శాతానికి పైగా నష్టాలతో స్థిర పడ్డాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 1190 పాయింట్లు (1.48 శాతం0 నష్టపోయి 79,043.74 పాయింట్ల వద్ద స్థిర పడింది. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అనుసరించే వాణిజ్య విధానాలు, వడ్డీరేట్లపై యూఎస్ ఫెడ్ రిజర్వ్ వైఖరిలో అనిశ్చితి ఫలితంగా దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. గురువారం మంత్లీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ఎక్స్‌పైరీ డేట్ కూడా జత కలవడంతో బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ ఒక శాతానికి పైగా నష్టాలతో స్థిర పడ్డాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 1190 పాయింట్లు (1.48 శాతం0 నష్టపోయి 79,043.74 పాయింట్ల వద్ద స్థిర పడింది. అంతర్గత ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 80,447.40 పాయింట్ల గరిష్టానికి చేరుకుని 78,918.92 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. అలాగే ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 360.75 పాయింట్లు పతనమై 23,914.15 పాయింట్ల వద్ద స్థిర పడింది. అంతర్గత ట్రేడింగ్‌లో 24,345.75 పాయింట్ల గరిష్టానికి దూసుకెళ్లి.. 23,873.35 పాయింట్ల కనిష్టానికి పతనమైంది. ఉక్రెయిన్ విద్యుత్ మౌలిక వసతుల ప్రాజెక్టులపై రష్యా క్షిపణి, డ్రోన్ దాడులు చేయడంలో భౌగోళిక ఉద్రిక్తతలు పెరుగుతాయన్న భయాల మధ్య ఈక్విటీ మార్కెట్లు పతనం అయ్యాయి. ఎన్ఎస్ఈ -50లో 46 స్టాక్స్ నష్టాలతో సరి పెట్టుకున్నాయి. ఎస్బీఐ లైఫ్, ఇన్ఫోసిస్, హెచ్డీఎఫ్సీ లైఫ్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్ 5.43 శాతం వరకూ నష్టపోయాయి. అదానీ ఎంటర్ ప్రైజెస్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్బీఐ, సిప్లా స్టాక్స్ మాత్రం 1.63 శాతం వరకూ లాభ పడ్డాయి. నిఫ్టీ మిడ్ క్యాప్-100, నిఫ్టీ స్మాల్ క్యాప్-100 ఇండెక్స్‌లు 0.05 శాతం చొప్పున పతనం అయ్యాయి. అత్యధికంగా నిఫ్టీ ఐటీ ఇండెక్స్ రెండు శాతానికి పైగా నష్టపోగా, నిఫ్టీ ఆటో, ఫైనాన్సియల్స్, ప్రైవేట్ బ్యాంక్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, హెల్త్ కేర్ ఇండెక్స్‌లు నష్టాలతో ముగిశాయి. నిఫ్టీ పీఎస్ యూ బ్యాంక్, మీడియా ఇండెక్స్‌లు 0.93 శాతం వరకూ లాభ పడ్డాయి. బీఎస్ఈ సెన్సెక్స్ -30 ఇండెక్స్‌లో ఎస్బీఐ మినహా అన్ని షేర్లు నష్టపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్ సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ స్టాక్స్ నష్టపోయారు. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73 డాలర్లు, ఔన్స్ బంగారం 2645 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.

## సునిల్ కుమార్ దేశం విడిచి వెళ్లకుండా చర్యలు చేపట్టాలి



**అమరావతి,:** తనను కస్టడీలో హింసించిన కేసులో సుప్రీంకోర్టు విచారణ పై డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు హర్షం వ్యక్తం చేశారు. తాజాగా రేణిగుంట విమానాశ్రయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఐడీ విచారణ పారదర్శకంగా సాగుతుందని చెప్పారు. తనపై దాడి చేసిన అధికారులు అరెస్ట్ అయ్యారు. త్వరలో మరికొందరూ అరెస్ట్ అవుతారని పేర్కొన్నారు. విజయ్ పాల్ నన్ను అక్రమంగా అరెస్ట్ చేసి దురుసుగా ప్రవర్తించారు. కోర్టులో వాస్తవాలు బయటపడుతున్నాయి. అప్పటి సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ తన ప్రైవేట్ సిబ్బంది తో తనపై దాడి చేయించారని తెలిపారు. అతి త్వరలోనే ఆ వివరాలు అన్ని కూడా బయటికి వస్తాయని వెల్లడించారు. సునీల్ కుమార్ రాష్ట్రం, దేశం విడిచి వెళ్లకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని మీడియాతో రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

## ప్రజల ఐక్యతే అతి పెద్ద ఆయుధం : హేమంత్ సోరెన్



రాంచీ : రాష్ట్ర ప్రజల ఐక్యత అతిపెద్ద ఆయుధమని, ఎవ్వరూ విడదీయలేరని, అణచివేయలేరని జెఎంఎం అధ్యక్షుడు హేమంత్ సోరెన్ గురువారం పేర్కొన్నారు. విప్లవాన్ని ఎంతగా అణచివేస్తే.. అంతకన్నా వేగంగా ఉవ్వెత్తున ఎగసిపడుతుందని పరోక్షంగా బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి చురకలంటించారు. "మనల్ని నిశ్శబ్దం చేయాలని చూసినప్పుడల్లా.. మన తిరుగుబాటు, విప్లవాల స్వరం పెరుగుతుంది. ఎందుకంటే జార?ండీలు ఎవరికీ తలవంచరు. చివరి వరకు పోరాటం కొనసాగిస్తారు " అని అన్నారు. "ఈ రోజు చారిత్రాత్మకం. ఇది మనందరి సమిష్టి పోరాటం ఫలితమని ఎక్స్‌లో పేర్కొన్నారు. స్వపరిపాలన (అబువా ప్రభుత్వం) కోసం ప్రజలను అభినందిస్తూ.. జార?ండ్ ఎల్లప్పుడూ ఆందోళనలు, పోరాటలకు జన్మనిస్తుందని అన్నారు. భగవాన్ బిర్సా ముండా, సిడో-కన్హు వంటి ప్రముఖ వీరుల వారసత్వాన్ని భుజాన వేసుకుని జెఎంఎం ప్రతి రోజూ ముందుకు సాగుతుందని అన్నారు. గురువారం సాయంత్రం 4.00 గంటలకు హేమంత్ సోరెన్ వరుసగా నాలుగవ సారి జార?ండ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ఆయనతో ప్రమాణం చేయించనున్నారు. రాంచీలోని మోరాబాది గ్రౌండ్‌లో జరగనున్న ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా పలువురు నేతలు హాజరుకానున్నారు

## బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల జాబితాలో ఏపీ



న్యూఢిల్లీ : ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో అత్యాచారాలు పెరిగిపోయాయి. ఈ ఘోరాల్లోనే కాదు.. బాల్య వివాహాల్లోనూ ఏపీ టాప్‌లో వుండటమే ఆందోళన కలిగించే విషయం. దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు అత్యధికంగా జరుగుతున్న ఏడు రాష్ట్రాల్లో ఏపీ ఒకటి. పశ్చిమ బెంగాల్, బీహార్, జార?ండ్, రాజస్థాన్, త్రిపుర, అస్సాం, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలతోపాటు, దేశంలో దాదాపు 300 జిల్లాల్లో జాతీయ సగటుతో పోలిస్తే బాల్య వివాహాల రేటు ఎక్కువగా ఉందని తాజాగా ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లో వివాహ వయసు కంటే ఇంకా తక్కువ వయసులోనే పెళ్లిళ్లు జరుగుతున్నాయని కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖా మంత్రి అన్నపూర్ణాదేవి వెల్లడించారు. దాదాపు ఐదుగురిలో ఒక అమ్మాయికి వివాహ వయసు కంటే ముందే పెళ్లి జరుగుతున్నట్లు పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. బుధవారం జరిగిన 'బాల్ వివాహ ముక్త్ భారత్' ప్రచార ప్రారంభ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. 'దేశంలో బాల్య వివాహాలను తగ్గించేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు చర్యలు తీసుకోవాలి. 2029 నాటికి బాల్యవివాహాల రేటు 5 శాతానికి తగ్గించేలా రాష్ట్రాలు ప్రణాళికలు రూపొందించాలి. ఆ లక్ష్యం కోసం కృషి చేయాలి. ప్రతి ఐదుగురు బాలికల్లో ఒకరికి 18 ఏళ్లలోపే వివాహం జరుగుతున్నది. బాల్య వివాహాలు అత్యంత తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనల్లో ఒకటి. చట్ట ప్రకారం నేరం కూడా. మన దేశంలో బాల్య వివాహాల నిరోధక చట్టం ఉంది. అయితే చట్టాలు మాత్రమే ఈ నేరాల్ని ఆపలేవు. సమాజంలో బాల్య వివాహాలపై అవగాహన పెంచేందుకు మనవంతుగా కృషి చేయాలి. ప్రపంచంలోనే దక్షిణాసియాలో బాల్య వివాహాల రేటు తక్కువగా ఉంది. గతేడాది దాదాపు రెండు లక్షల బాల్య వివాహాలు నిరోధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం దక్షిణాసియాలోనే బాల్యల వివాహాల రేటు తక్కువగా ఉంది. ఈ విజయంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది' అని ఆమె అన్నారు. బాల్య వివాహాలను నిరోధించడంలో భాగంగానే 'బాల్ వివాహ ముక్త్ భారత్' ప్రచారాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఈ క్యాంపెయిన్ ప్రధాన ఉద్దేశం బాల్య వివాహాలను నిరోధించడం, వీటిపై అవగాహన పెంచడానికి, ఈ కేసులను మోనిటర్ చేయడానికి పురోగతి సాధించేందుకే ప్రారంభిస్తున్నట్లు అన్నపూర్ణాదేవి వెల్లడించారు. భారత్ బాల్య వివాహాల విముక్తి దేశంగా ఉండాలని, దీనికి పౌరుల భాగస్వామ్యం కీలకమని ఆమె అన్నారు.

## తిరిగి దక్షిణ లెబనాన్‌కు పయనమైన స్థానికులు



బీరుట్ : ఇజ్రాయిల్, హిజ్బుల్లా కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత, వేలాది మంది గురువారం దక్షిణ లెబనాన్‌కు తిరిగి పయనమయ్యారు. భారీగా కార్లు, వ్యాన్‌లు టైర్ నగరం మీదుగా పయనిస్తున్న దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఇజ్రాయిల్ దాడులతో వేలాది మంది లెబనాన్‌ను విడిచి సురక్షిత ప్రాంతాలకు పారిపోయిన సంగత తెలిసిందే. రెండు నెలల అనంతరం ఓ తండ్రి, కుమార్తెలు తిరిగి కలుసుకున్న దృశ్యాలను జాతీయ మీడియా విడుదల చేసింది. ఈ సందర్భంగా కాల్పుల విరమణను స్వాగతిస్తున్నట్లు ప్రకటించింది. కాల్పుల విరమణతో పలువురు తిరిగి తమ కుటుంబ సభ్యులను కలుసుకుంటున్నారని పేర్కొంది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5.00 గంటల నుండి 7.00 గంటల వరకు లిటాని నదికి దక్షిణంగా లెబనాన్ నివాసితులను వెళ్లవద్దని ఇజ్రాయిల్ సైన్యానికి చెందిన అరబిక్ ప్రతినిధి హెచ్చరించారు. ఇజ్రాయిల్ దళాలు ఇప్పటికి అక్కడ ఉన్నాయని అన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం.. లిటానికి దక్షిణంగా లెబనాన్ సైన్యం అదనపు దళాలను మోహరించడం ప్రారంభించిందని చెప్పారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ స్వాగతించింది. చర్చలు, దౌత్యం ద్వారా ఇరు దేశాల మధ్య సమస్యను పరిష్కరించడానికి తాము మద్దతిస్తామని తెలిపింది. ఇజ్రాయిల్, హిజ్బుల్లా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం బుధవారం తెల్లవారుజాము నుండి అమల్లోకి వచ్చింది. అమెరికా, ఫ్రాన్స్ మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందాన్ని ఇరుపక్షాలు ఆమోదించాయి.

# దారుణ విద్వేష క్రీడ!




అయిదు నెలలుగా బంగ్లాదేశ్‌లో అల్పసంఖ్యాకులపై అల్లర్లు సాగుతూనే ఉన్నాయి. హిందూ సాధువు చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్ ఆ దేశంలో మైనారిటీలు ఎదుర్కొంటున్న పెను సవాళ్ళకు తాజా ఉదాహరణ. మైనారిటీల హక్కుల కోసం బలంగా గళం విప్పే దాస్ బంగ్లాదేశీ జాతీయ పతాకాన్ని అవమానించారంటూ రాజద్రోహ నేరం మోపడం విడ్డూరం. ఆయనను మంగళవారం అరెస్ట్ చేసి, బెయిలివ్వకుండా, పది రోజుల కస్టడీకి పంపడంతో నిరసనలు చెలరేగాయి. సందట్లో సడేమియాగా దుష్టశక్తులు అల్లర్లు రేపి, పొరపాటున ఓ ముస్లిమ్ లాయర్ మరణానికి కారణమై, ఆ పాపం మైనా రిటీల నెత్తిన వేయడంతో ఢాకా మరోసారి భగ్గుమంది. ఆలయాలపై దాడులు, ప్రాణనష్టంతో... మైనారిటీలనూ, భావప్రకటనాస్వేచ్ఛనూ కాపాడాలంటూ బంగ్లాను భారత్ అభ్యర్థించాల్సొచ్చింది. ఇస్లామ్ అధికారిక మతమైనా, లౌకికవాద, ప్రజాస్వామ్య దేశంగా, సమానత్వానికి రాజ్యాంగ బద్ధులమని చెప్పుకొనే బంగ్లా ఆ మాటకు తగ్గట్టు వ్యవహరించడం మానేసి, చాలాకాలమైంది. అందుకు తగ్గట్టే తాజాగా 'ఇస్కాన్'ను ర్యాడికల్, మత ఛాందసవాద సంస్థ అని బంగ్లా అటార్నీ జనరల్ బుధవారం అభివర్ణించడం ఆందోళనకరం. 'ఇస్కాన్'ను నిషేధించాలని బంగ్లా యోచిస్తు న్నట్టు వార్త. ఆధ్యాత్మిక చైతన్యం, పీడిత జన సముద్ధరణ కోసం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాల్లో పనిచేస్తున్న ఒక సంస్థపై అలాంటి నిర్ణయం తీసుకోవాలనుకోవడం అక్షరాలా బుద్ధిహీనతే. దేశంలోని విభిన్న వర్గాల మధ్య సౌహార్దం పెంపొందించి, బాధితులకు న్యాయం చేసి, మానవ హక్కుల్ని కాపాడాల్సిన ప్రభుత్వం ఏ శక్తుల ప్రోద్బలంతో ఇలా మాట్లాడుతోందన్నది ఆశ్చర్యకరం. జూలై నాటి ప్రజా ఉద్యమంతో ఢాకాలో ప్రభుత్వ మార్పు జరిగిపోయింది కానీ, అల్పసంఖ్యాక వర్గాలపై సాగుతున్న దాడులు మాత్రం అప్పటి నుంచి ఆగడం లేదు. మైనారిటీలను పూర్తిగా తరిమేసి, బంగ్లాను హిందూ రహిత దేశంగా మార్చాలనే పన్నాగం దీనికి వెనక ఉందని స్థానిక స్వతంత్ర విశ్లేషకుల మాట. ఈ అల్లర్లు, అల్పసంఖ్యాక హిందువులపై దాడుల వెనుక మత ఛాందస జమాతే ఇస్లామీ ఉందనేది స్పష్టం. హసీనా సర్కారు కాలంలో నిషేధానికి గురైన ఈ ర్యాడికల్ గ్రూపు, అలాగే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ)లు యూనస్ యంత్రాంగంలో భాగమే. అసలు ఈ ప్రయత్నమంతా ఇస్లామిక్ షరియత్‌ను ప్రవేశపెట్టి, బంగ్లాదేశ్‌ను ప్రజాస్వామ్య ఎన్నికలు, పార్ల మెంట్‌తో పని లేని దేశంగా మార్చాలనే వ్యూహంలో భాగమని ఒక వాదన వినిపిస్తోంది. అదే గనక నిజమైతే, అత్యంత ప్రమాదకర పరిణామం. పౌరసమాజం, రాజకీయ నేతలు, ప్రజలు కలసి కట్టుగా అలాంటి వ్యూహాలను భగ్నం చేసి, కష్టించి సంపాదించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి. అసలు అఫ్ఘన్ లాగానే బంగ్లాను తమ ప్రయోగశాలగా చేసుకోవాలని పాశ్చాత్య ప్రపంచం భావిస్తున్నట్టుంది. అప్పుడిక బంగ్లా మరో తీవ్రవాద కేంద్రంగా మారే ప్రమాదముంది. అది భారత్‌కే కాదు... యావత్ ప్రపంచానికి నష్టం. నిజానికి, ఆసియా - పసిఫిక్ కూటమిలో బంగ్లాను భాగం చేసుకొని, లబ్ధి పొందాలని అమెరికా భావించింది. నిరుటి హసీనా సర్కార్ నో చెప్పడంతో అది కుదరలేదు. మొన్నటి అమెరికా ఎన్నికల్లో కమలా హ్యారిస్ గెలిచి ఉంటే ఏమో కానీ, ట్రంప్ గెలవడంతో బంగ్లా మధ్యంతర సర్కార్ సారథి - ట్రంప్ ద్వేషి ప్రొఫెసర్ మహమ్మద్ యూనస్ గొంతులో పచ్చి వెలక్కాయ పడింది. ట్రంప్ పగ్గాలు చేపట్టాక బంగ్లాపై కఠినవైఖరి అవలంబిస్తారని యూనస్‌కు తెలుసు. అందుకే, ఆలోగా మైనారిటీలపై అల్లర్లను ఆఖరి అస్త్రంగా చేసుకున్నారట. బంగ్లా ప్రజల ఆశలు, ఆకాంక్షలను గుర్తించి, స్వతంత్ర బంగ్లాదేశ్ అవతరణకు అయిదు దశాబ్దాల పైచిలుకు క్రితం భారత్ అండగా నిలిచింది. కానీ, ఇప్పుడు అదే గడ్డపై భారత వ్యతిరేకత, మైనారిటీలపై ద్వేషాలను స్వార్థపరులు పెంచిపోషించడం విషాదం. దాదాపు 14 ఏళ్ళ పైగా షేక్ హసీనా ఏలుబడిలో నియంత పోకడల వల్ల మానవ హక్కుల ఉల్లంఘన, అణచివేత సాగిందని ఆరోపణలొస్తే, కొత్త హయాం కూడా తక్కువేమీ తినలేదు. విజృంభిస్తున్న విద్వేషం, విధ్వంసం ఢాకాలో పత్రికా స్వాతంత్ర్యానికి సైతం ముప్పుగా మారాయి. 'ప్రథమ్ ఆలో', 'ది డైలీ స్టార్'లాంటి స్వతంత్ర పత్రికా రచనకు పేరుపడ్డ పత్రికలపై దాడులు అందుకు ఓ మచ్చుతునక. బాధితు లకు సత్వర న్యాయం కోసం ప్రత్యేక ట్రిబ్యునళ్ళ ఏర్పాటు సహా మైనారిటీల కనీసపాటి ఆకాంక్షల్ని నెరవేర్చడానికి బంగ్లా సర్కార్‌కు ఉన్న కష్టమేమిటి? హసీనా సర్కార్‌ను గద్దె దింపినప్పటి నుంచి ఇప్పటికి బంగ్లాలో మైనారిటీలపై 2 వేలకు పైగా దాడులు జరిగాయి. హిందూ, బౌద్ధ, క్రైస్తవ సోదరులపై జరుగుతున్న ఈ దౌర్జన్యకాండను మతపరంగా కాక మానవ హక్కుల పరంగా చూడాలి. అప్పుడే సమస్య తీవ్రత అర్థమవుతుంది. 1930లో బంగ్లాలో 30 శాతం పైగా ఉన్న హిందువులు ఇప్పుడు కేవలం 8 శాతం చిల్లరకు పడిపోయారన్న నిష్ఠుర సత్యం అక్కడ జరుగుతున్నదేమిటో ఎరుకపరుస్తుంది. విద్యుత్ సహా, బియ్యం, పత్తి, చమురు లాంటి అనేక సరుకుల విషయంలోనూ మనపై భారీగా ఆధారపడ్డ బంగ్లా సర్కార్‌పై ఇకనైనా భారత్ కఠినవైఖరిని అవలంబించాలి. పొరుగు దేశంలో బతుకు భయంలో ఉన్న హిందువులను కాపాడేందుకు క్రియాశీలంగా వ్యవహరించాలి. కేవలం మాటలకు పరిమితం కాకుండా, దౌత్య, వాణిజ్య రంగాల్లో చేయగలిగినదంతా చేయాలి. పేరుకు మాత్రం లౌకికవాదం ముసుగు వేసుకొని, మైనారిటీలకు వ్యతిరేకంగా, తెర వెనుక శక్తుల చేతుల్లో కీలుబొమ్మగా మిగిలిన అసమర్థ యూనస్ సర్కార్‌పై అంతర్జాతీయంగానూ ఒత్తిడి తేవాలి. అప్పుడే ఫలితం ఉంటుంది.

# సరైన సమయంలో






ఒకవైపు రాజ్యాంగంపై దాడి చేస్తూ, మరోవైపు తామే దాని పరిరక్షకులమని చెప్పుకుంటూ దేశ ప్రజల్లో మితవాద శక్తులు అయోమయాన్ని సృష్టిస్తున్న వేళ రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోషలిస్టు పదాల వినియోగంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పు చారిత్రాత్మకమైనది. ఈ తీర్పుతో మతవాద, మితవాద శక్తుల బండారాన్ని మరోసారి దేశ ప్రజల ముందు అత్యున్నత న్యాయస్థానం బట్టబయలు చేసింది. దేశ ప్రజలందరి స్వేచ్ఛకు, భద్రతకు, గౌరవప్రదమైన జీవనానికి పూచీ ఇచ్చే ఈ పదాల వినియోగంపై అభ్యంతరాలు అర్ధరహితమని తేల్చిచెప్పింది. రాజ్యాంగ వజ్రోత్సవాలకు ఒక్క రోజు ముందు అత్యున్నత న్యాయస్థానం ఈ తీర్పును ప్రకటించింది. అయితే, నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అట్టహాసంగా నిర్వహించిన వజ్రోత్సవాల్లో సుప్రీం తీర్పు ఊసు నామమాత్రంగా కూడా లేకపోవడం, ఆ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లే సంకల్పం కొంచెం కూడా కనిపించకపోవడం గమనార్హం.దేశ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన సందేశంలోగానీ, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో మోడీ చేసిన ప్రసంగంలోగాని ఈ అంశాన్ని ప్రస్తావించకపోవడం యాదృచ్ఛికం కాదు. కీలకమైన ఈ అంశంపై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌ల వైఖరికి, రాజ్యాంగానికి, దేశ ప్రజలకు పొంచి ఉన్న ముప్పునకు ఈ మౌనాన్ని సంకేతంగానే భావించాలి. నిజానికి రాజ్యాంగ పీఠికలోని 'లౌకిక..సోషలిస్టు' పదాలపై మితవాద శక్తుల దాడి ఇప్పటిది కాదు. అలాగే ఈ పదాల వినియోగాన్ని ప్రశ్నించే ప్రయత్నాలను సుప్రీంకోర్టు తిరస్కరించడమూ కొత్త కాదు. పీఠికను సవరించే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదంటూ రాజ్యసభ మాజీ సభ్యుడు సుబ్రమణ్య స్వామి, న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ విడివిడిగా దాఖలు చేసిన పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం తోసిపుచ్చింది. పార్లమెంటుకు ఉన్న రాజ్యాంగ సవరణ అధికారం ప్రవేశికకు కూడా వర్తిస్తుందని స్పష్టం చేసింది. మన రాజ్యాంగం సజీవంగా, చలనశీలతను కలిగి ఉండాలని రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షించారని ధర్మాసనం పేర్కొంది. అదే సమయంలో కేశవానంద భారతి కేసులో పేర్కొన్న రాజ్యాంగ మౌలిక స్వరూప (బేసిక్ స్ట్రక్చర్) అంశాన్ని ప్రస్తావించింది. ప్రభుత్వాలు ఎటువంటి ఆర్థిక విధానాలు అనుసరించాలన్నది రాజ్యాంగం నిర్దేశించలేదని, అదే సమయంలో అందరికీ సమాన అవకాశాలు, సమానత్వం ఉండాలన్న రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షను సోషలిస్టు అనే పదం తెలియచేస్తుందని ధర్మాసనం వివరించింది. ప్రభుత్వానికి సొంత మతం ఉండదని, అన్ని మతాల వారు సమానమే అని ప్రజలందరికి సమాన హక్కులు వర్తిస్తాయని, ప్రభుత్వానికున్న లౌకిక స్వభావం ప్రజల మత విశ్వాసాల ఆచరణను అడ్డుకోకూడదని పేర్కొంది. ప్రభుత్వం ఏ మతానికీ మద్దతివ్వకూడదని, అలాగే ఏ మతాన్ని వ్యతిరేకించకూడదని ధర్మాసనం దిశా నిర్దేశం చేసింది. ఇప్పుడే కాదు, 1994 నాటి ఎస్ఆర్ బొమ్మయ్ కేసులో సెక్యులరిజాన్ని రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగంగా సుప్రీంకోర్టు పేర్కొంది. వివక్ష లేకుండా అన్ని మతాల వారికి సమాన అవకాశాలు, భద్రత కల్పిస్తామని సెక్యులరిజం అనే పదం తెలుపుతుందని మరో కేసులో వివరించింది. 1978లోని ఫ్రాన్సిస్ కొరోలి వర్సెస్ యు.టి ఆఫ్ ఢిల్లీ, 1996లో జాతీయ మానవ హక్కుల కమిషన్ దాఖలు చేసిన పిటిషన్‌లోనూ, 2002లో అరుణా రాయ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులోనూ అత్యున్నత న్యాయస్థానం ఇదే వైఖరిని పదేపదే చెప్పింది. 'భారత ప్రజలమైన మేము..'అంటూ ప్రారంభమయ్యే పీఠిక మన రాజ్యాంగపు ఆత్మ! సుదీర్ఘ స్వాతంత్ర్య పోరాటపు సంఘర్షణ, దాని లక్ష్యాలు, దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు దానిలో ఇమిడి ఉన్నాయి. స్వాతంత్ర్య పోరాటంతో ఏ మాత్రం సంబంధంలేని మితవాద శక్తులు ఆ పోరాట ఫలాలను ధ్వంసం చేయడానికి అదేపనిగా ప్రయత్నాలు చేస్తున్నాయి. దోపిడికి అన్ని విధాల అనుకూలించే మనువాద భావజాలాన్ని రుద్దడమే వారి లక్ష్యం. ఆ ప్రయత్నాలను ప్రతిఘటించి సమానత్వం, సామాజిక న్యాయం, లౌకికతత్వాన్ని పెంపొందించే రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం.

# ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తెలంగాణ

### కొత్త ప్రాంతాల గుర్తింపు, అభివృద్ధికి చర్యలు
### కృష్ణ, గోదావరి పరీవాహక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
### వినోద కేంద్రాలుగా పర్యాటక ప్రాంతాలు
### త్వరలో తెలంగాణ టూరిజం పాలసీ




హైదరాబాద్: ప్రపంచ పర్యాటక గమ్యం స్థానంగా తెలంగాణ దూసుకుపోతున్నది. గత పదేండ్ల పాలనలో రాష్ట్రంలో పడకేసిన టూరిజాన్ని కొత్త సర్కార్ పరుగులు పెట్టిస్తున్నది. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, సహజ వనరులు పుష్కలంగా ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక, పురావస్తు ప్రాంతాలను గుర్తించి వాటిని టూరిస్టు హబ్‌లుగా మార్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. తెలంగాణను గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా తీర్చిదిద్దేందుకు నూతన పర్యాటక విధానాన్ని అందుబాటులోకి తేనున్నట్టు సర్కార్ చెబుతోంది. . రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పెద్దఎత్తున అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టింది. వనరులు, చారిత్రక వారసత్వ సంపద అంతగా లేని ప్రపంచంలోని అనేక దేశాలు టూరిజంపై వచ్చే ఆదాయంతోనే మనుగడ సాధిస్తున్నాయి. అన్నీ ఉన్న తెలంగాణ ఈ రంగాన్ని ఆదాయ మార్గంగా మార్చుకోలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించడంతో పాటు విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను చేపట్టింది. అడ్వెంచర్, రీక్రియేషన్, ఆధ్యాత్మిక, వారసత్వ, డెస్టినేషన్ వెడ్డింగ్, నేచర్ అండ్ వైల్డ్ లైఫ్, హెరిటేజ్ అండ్ కల్చర్ తదితర అంశాల ఆధారంగా మరిన్ని ప్రాంతాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నది. పర్యాటకులకు స్వర్గధామంగా కొనియాడుతున్న లక్నవరం జలాశయంలో ఇప్పటికే రెండు ద్వీపాలు అందుబాటులో ఉండగా, తాజాగా మరో ద్వీపాన్ని అందుబాటులోకి తెచ్చారు. ప్రపంచ స్థాయికి తగ్గకుండా అనేక హంగులతో రూ. 7 కోట్ల వ్యయంతో 3 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేశారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న పర్యాటక కార్యక్రమాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించి ప్రాజెక్‌లకు ప్రభుత్వం పరిపాలనపరమైన అనుమతులు జారీ చేసింది. మంథని, రామగిరి కోట, కోదాడ, మధిర, జమలాపురం, సింగూర్, కొల్లాపూర్, శ్రీరంగాపూర్, కొడంగల్, నెలకోండపల్లి, పాలేరు, నాగార్జునసాగర్, సూర్యాపేట్, భూపాలపల్లి, నల్గొండ, అనంతగిరి, మహబూబ్‌నగర్, జోడేఘాట్ ప్రాంతాల అభివృద్ధికి రూ. 99.46 కోట్ల పరిపాలనా అనుమతులను మంజూరు చేసింది. రాష్ట్ర నలుమూలల ఉన్న పర్యాటక ప్రాంతాలను వెడ్డింగ్ డెస్టినేషన్ కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టింది. శ్రీశైలం, సోమశిల, నాగర్జున సాగర్ వరకు 160 కిలోమీటర్ల మేర నల్లమల అడవుల గుండా ప్రవహిస్తున్న కృష్ణా నదీ తీరం, దట్టమైన అడువులు, వన్యప్రాణులు, జలపాతాలను డెస్టినేషన్ కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కసరత్తు చేస్తోంది. నల్లమల అటవీ ప్రాంతం, కొండకోనల మధ్య కృష్ణా నదిలో విహారానికి లాంచీ జర్నీని నవంబర్ 2న పర్యాటక శాఖ ప్రారంభించింది. సోమశిల నుంచి శ్రీశైలానికీ, నాగర్జున సాగర్ నుంచి శ్రీశైలానికి లాంచీ సేవలను పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చారు. అలాగే కేంద్ర పర్యాటక శాఖ ఆర్థిక సహాయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు సంబంధించి రాష్ట్ర పర్యాటక శాఖ పంపిన ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. రూ. 56.81 కోట్లతో భువనగిరి కోట, రూ. 38 కోట్లతో అనంతగిరి హిల్స్, రూ. 25 కోట్లతో బుద్ధవనం, నాగార్జునసాగర్, రూ.10 కోట్లతో నిజాంసాగర్‌లో పనులను చేపట్టనున్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే పనులు ప్రారంభించనున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పథకంలో భాగంగా రూ. 250 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఈ నిధులతో నాగర్జున సాగర్, రామప్ప, నల్లమల, కాళేశ్వరం, మధిరలోని పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దనున్నారు.

### నూతన ఒరవడికి శ్రీకారం

టూరిజంలో ప్రమోషన్ లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అనేక వినూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రాంతాలను, చారిత్రక కట్టడాలను విద్యార్థులు ఉచితంగా సందర్శించేందుకు "తెలంగాణ దర్శిని" అనే కొత్త కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. కార్పొరేట్, ఐటీ సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు హరితహౌటళ్లలో 10 శాతం డిస్కౌంట్ అందిస్తోంది. పర్యాటకులతో పాటు జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు, ఆయా పనుల నిమిత్తం తెలంగాణకు వచ్చే వారిని పర్యాటక ప్రాంతాలకు తీసుకువెళ్లేందుకు ప్రత్యేక కార్యచరణను రూపొందించి, చేయాలని యోచిస్తోంది.

### టూరిస్ట్ కారిడార్‌గా హైదరాబాద్

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు కలుపుతూ టూరిస్టు కారిడార్‌ను ఏర్పాటు చేసేందుకు పర్యాటక శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. దేశ, విదేశీ పర్యాటకులకు కేరాఫ్ అడ్రస్‌గా ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నగరంలోని చార్మినార్, గోల్కొండ, సాలార్‌జంగ్ మ్యూజియం, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం, అమరవీరుల స్థూపంతో పాటు అనేక అధ్యాతిక, చారిత్రక ప్రాంతాలను కలుపుతూ టూరిస్ట్ సర్క్యూట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే మూసీని లండన్‌లోని థేమ్స్ నదీ తీరం తరహాలో అభివృద్ధి చేసేందుకు పలు కంపెనీలతో ఇప్పటికే ఒప్పందం కుదిరింది. భవిష్యత్‌లో నగరంలో మరిన్న టూరిస్ట్ ప్రాంతాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేసేందుకు పర్యాటక శాఖ కసరత్తు చేస్తున్నది.